




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States








సంపుటి : 23 | సంచిక : 126 | ది.23-7-2024 | విజయవాడ | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


# ఐదేళ్లలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం.. గవర్నర్ నజీర్ ప్రసంగం..



**అమరావతి, జూలై 22 (వార్తాప్రభ)** ఏపీ అసెంబ్లీలో గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగం కొనసాగుతోంది. ఉభయ సభలను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తున్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని వైసీపీ ఎమ్మెల్యేలు సభలో నిరసన వ్యక్తం చేస్తున్నారు. నల్లకండువాలతో సభకు హాజరైన జగన్, వైసీపీ ఎమ్మెల్యేలు.. గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకున్నారు. సేవ్ డెమోక్రసీ అంటూ నినాదాలు చేస్తూ సభలో గందరగోళం సృష్టించారు. అయితే, వైసీపీ ఎమ్మెల్యేల నినాదాల మధ్య గవర్నర్ అబ్దుల్ నజీర్ తన ప్రసంగాన్ని కొనసాగించారు. సందర్భంగా వైసిపి సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. అంతకు ముందు గవర్నర్ మాట్లాడుతూ.. "విభజనతో రాష్ట్రంలో లోటు బడ్జెట్ మిగిలింది. దీంతో రాష్ట్రం ఒడిదుడుకులకు లోనైంది. వైసీపీ ప్రభుత్వం అరాచక పాలన చేసింది. ప్రతీకార రాజకీయాలు చేసింది. విభజన అశాస్త్రీయంగా జరిగింది. దీంతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. 2014-19 మధ్య రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయి. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పరిశ్రమలు వెనక్కి వెళ్లిపోయాయి. పెట్టుబడిదారులు రాష్ట్రం వైపు చూడలేదు. 2019లో రాష్ట్రం అభివృద్ధి దిశగా పరుగులు పెడుతున్న సమయంలో అధికారం మారింది. గత ఐదేళ్లలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయి. మూడు రాజధానుల పేరుతో జగన్ ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయం తీసుకుంది. ప్రాజెక్టులపై మూల ధన వ్యయం 56 శాతానికి పడిపోయింది." అని గవర్నర్ నజీర్ పేర్కొన్నారు.

# అసెంబ్లీ గేట్ వద్ద పోలీసులతో జగన్ వాగ్వాదం

● అసెంబ్లీకి నల్ల కండువాలు, ప్లకార్డులతో వచ్చిన జగన్, వైసీపీ సభ్యులు ● ప్లకార్డులు తీసుకెళ్తుండటంపై అభ్యంతరం వ్యక్తం చేసిన పోలీసులు ● పోలీసుల తీరు దారుణంగా ఉందన్న జగన్



**వెలగపూడి,జూలై 22 (వార్తాప్రభ) :** ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ నజీర్ ప్రసంగిస్తున్నారు. మరోవైపు అసెంబ్లీ సమావేశాల్లో నిరసన తెలిపేందుకు వైసీపీ అధినేత జగన్ తన పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి నల్లకండువాలు, బ్యాడ్జీలతో వచ్చారు. వీరిని పోలీసులు అసెంబ్లీ గేట్ వద్దే అడ్డుకున్నారు. ప్లకార్డ్స్ తీసుకెళ్తుండటంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో జగన్ కు, పోలీసులకు మధ్య వాగ్వాదం జరిగింది. పోలీసుల తీరుపై జగన్ మండిపడ్డారు. ప్లకార్డులను లాక్కుని, చింపేసే హక్కు ఎవరిచ్చారని జగన్ ప్రశ్నించారు. అధికారం ఏ పార్టీకి శాశ్వతం కాదని చెప్పారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని మండిపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడటమే ముఖ్యమని చెప్పారు. ప్లకార్డులను ఆపాలని ఎవరు ఆదేశించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు వ్యవహరిస్తున్న తీరు దారుణంగా ఉందని అన్నారు. చట్ట ప్రకారం పోలీసులు నడుచుకోవాలని మండిపడ్డారు. మరోవైపు సభ ప్రారంభం అవుతుండటంతో... నల్ల కండువాలతోనే సభలోకి వైసీపీ సభ్యులను పోలీసులు అనుమతించారు. ఇంకోవైపు, సభలో గవర్నర్ ప్రసంగం కొనసాగుతుండగానే జగన్ సభ నుంచి బయటకు వచ్చారు.

# వరద ప్రభావిత ప్రాంతాల్లో రక్షిత తాగునీరు సరఫరాకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు

●రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు



**అమరావతి,జూలై 22 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలతోపాటు వరద ప్రభావం పడిన గ్రామాల్లోని ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. రక్షిత తాగు నీరు సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. అందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. నీటి కాలుష్యం లేకుండా చూసుకోవాలని, క్లోరినేషన్ పై ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలని సూచించారు. సోమవారం మధ్యాహ్నం శాసన సభలోని తన కార్యాలయంలో నిర్వహించిన జనసేన పార్టీ శాసనసభ పక్ష సమావేశంలో వర్షాలు, వరదల ప్రభావంపై ఎమ్మెల్యేలతో చర్చించారు. వరద ప్రభావంపడిన ప్రాంతాల శాసన సభ్యులు అక్కడి పరిస్థితులను వివరించారు. పోలవరం నియోజకవర్గంలో వేలేరుపాడు మండలంలోని 12 గ్రామాలు పూర్తిగా నీట మునిగి ఉన్న పరిస్థితి గురించి ఆరా తీశారు. పెదవాగు ప్రాజెక్ట్ ప్రభావంతో అక్కడి గ్రామాలు వరద బారిన పడుతున్న విషయం చర్చకు వచ్చింది. వేలేరుపాడుతోపాటు కుక్కునూరు మండలంలోని గ్రామాల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గోదావరి జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లో వరద ప్రభావాన్ని ఎమ్మెల్యేలు వివరించారు. వరద ప్రభావం పడిన గ్రామాల్లో తాగునీటి సరఫరాతోపాటు అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రివర్యులు సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో రహదారులకు ఈ వర్షాల వల్ల ఏ మేరకు నష్టం వాటిల్లిందో నివేదిక ఇవ్వాలని పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. తక్షణమే మరమ్మతులు చేయవలసిన రహదారులను గుర్తించాలని సూచించారు.

# రాజకీయాలకు అతీతంగా హైదరాబాద్ అభివృద్ధి చేసుకుందాం

● డ్రగ్స్ ఫ్రీ సిటీ గా హైదరాబాద్ ● డెంగ్యూ కేసులు రాకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలి.. ● హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా చర్యలు ● శాసన సభ సమావేశాల్లోపు హైదరాబాద్ సమస్యల పై ముఖ్యమంత్రి తో నగర ఎమ్మెల్యేల భేటీ - మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, జూలై 22 (వార్తాప్రభ) :** హైదరాబాద్ నగర ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా శాసన సభ బడ్జెట్ సమావేశాల్లోపు నగర అభివృద్ధి పలు నియోజకవర్గాల్లో ఉన్న సమస్యలు ,బడ్జెట్ లో నగరానికి కావాల్సిన అవసరాల పై హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన హైదరాబాద్ జిల్లా అభివృద్ధి పై సమీక్షా సమావేశం జరిగింది. సమావేశంలో నగర ఎమ్మెల్యేలు గణేష్,కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, ఎంఐఎం ఎమ్మెల్యేలు మహమ్మద్ ముబీన్, కౌసర్ మోహినుద్దీన్, అబ్దుల్లా బలాల , మాజిద్ హుస్సేన్ ,జాఫర్ హుస్సేన్ ఎమ్మెల్సీలు బలమూరి వెంకట్ , ప్రభాకర్ రావు, మీర్జా రియాజ్ ఉల్ హుస్సేన్ ఎఫండి ,మీర్జా రహమాన్ , తదితరులు పాల్గొన్నారు. శాసన సభ బడ్జెట్ సమావేశాల్లోపు రాజకీయాలకు అతీతంగా నగర ఎమ్మెల్యేలు ,ఎమ్మెల్సీలతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు ,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ని కలిసి నగర అభివృద్ధికి కావాల్సిన అవసరాలు , పెండింగ్ బిల్లులు , నగరంలో జరుగుతున్న ఎస్ఆర్డిపి, ఎస్ఎన్డిపి పనుల పురోగతి తదితర అంశాలపై విజ్ఞప్తి చేయాలని సమావేశంలో చర్చించారు.. నగరంలో డెంగ్యూ కేసులు రాకుండా వైద్యాధికారులు జాగ్రత్త చర్యలు చేపట్టాలని నీళ్ళు నిల్వ ఉండకుండా జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జీహెచ్ఎంసీ ,హెచ్ఎండిఎ,వాటర్ వర్క్స్ , ఎలక్ట్రిసిటీ పలు సమస్యలు , పెండింగ్ బిల్స్, ప్రస్తుతం వర్క్స్ కి అవసరమైన నిధులు హైదరాబాద్ అవసరాలు ఇవి అనే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోతామని తెలిపారు. డ్రగ్స్ ఫ్రీ సిటీ కి తీర్చిదిద్దడానికి ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. కొన్ని మెడికల్ షాపులలో డ్రగ్స్ సంబంధిత ఔషధాలు బయటపడుతున్నాయన్న ఎమ్మెల్యేల పిర్యాదు తో అలాంటివి ఏం ఉన్న తక్షణమే సీజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. నగరంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ పై తీసుకుంటున్న చర్యలు ,లా అండ్ ఆర్డర్ పై హైదరాబాద్ సీపీ శ్రీనివాస్ రెడ్డి ని అడిగి తెలుసుకున్నారు. నగరంలో గురుకులాలు ,ప్రభుత్వ హాస్టల్ లు , స్కూల్ లు తదితర వాటిపై ఎమ్మెల్యేలు అధికారులు తనిఖీ చేపట్టాలని కోరారు. అప్పుడే విద్యార్థులకు ఒక భరోసా ఇవ్వగలమని సూచించారు.. నగరంలో స్కూల్ లలో ఉన్న పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. పాఠశాలలో తాగు నీటి సమస్యలు లేకుండా చూడాలని హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై అధికారులను ఆదేశించారు.అన్నిటినీ క్రోడీకరించి హైదరాబాద్ అభివృద్ధి పై ప్లాన్ ఆఫ్ యాక్షన్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ తగ్గకుండా మరింత పెంచేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సమీక్షా సమావేశంలో భాగంగా నగర ఎమ్మెల్యేలు నియోజకవర్గ సమస్యల పై మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వాటన్నిటిపై వెంటనే అధికారులతో మాట్లాడి అక్కడ తీసుకోవాల్సిన చర్యలపై ఆదేశించారు. కంటోన్మెంట్ లో నీటి ఇబ్బందులు తీవ్రంగా ఉన్నాయని ఎమ్మెల్యే గణేష్ మంత్రి దృష్టికి తీసుకురాగా దానిని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఇతర అంశాలపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయి సమస్యలు పరిష్కారం చేసుకుందామని హామీ ఇచ్చారు..అధికారులు వారి డిపార్ట్మెంట్ లలో తీసుకుంటున్న చర్యలపై సమావేశంలో చర్చించారు జీహెచ్ఎంసీ ,హైదరాబాద్ లా అండ్ ఆర్డర్,వాటర్ వర్క్స్, ఎలక్ట్రిసిటీ తదితర అంశాలపై అధికారులు చర్చించారు. ఈ సమావేశములో పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ,జీహెచ్ ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి , హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురశెట్టి,అధికారులు అశోక్ రెడ్డి ముస్తఫా ,అడిషనల్ సీపీ లా అండ్ ఆర్డర్ మాన్ ,అడిషనల్ సీపీ ట్రాఫిక్ విశ్వ ప్రసాద్ ,సెంట్రల్ జోన్ డీసీపీ అక్షన్ష్ యాదవ్ వివిధ విభాగాల అధికారులు హాజరయ్యారు.

# ఖరీఫ్ సీజన్‌కు పూర్తిస్థాయిలో సంసిద్ధమయ్యాం : మంత్రి అచ్చెన్నాయుడు



**అమరావతి,జూలై 22 (వార్తాప్రభ) :** ఏపీలో ఖరీఫ్ సీజన్‌కు పూర్తి స్థాయిలో సంసిద్ధమయ్యామని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. రాష్ట్రంలో 50 శాతానికి పైగా అధిక వర్షపాతం నమోదు కావటం శుభసూచికమన్నారు. ఉపాధిహామీలో పంట కాలువలు పూడిక తీసేందుకు తక్షణ చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. పంట పొలాల్లో నీటి నిల్వ తొలగింపు, తేమ ద్వారా ఆశించే తెగుళ్ల నివారణకు రైతులకు సూచనలు చేస్తున్నామని వివరించారు. అమరావతిలోని వెంకటపాలెటంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చెరువులు, ప్రాజెక్టుల్లో నీటి సంరక్షణ చర్యలు చేపట్టామని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఖరీఫ్ సీజన్ కోసం 17.50 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించామని చెప్పారు. ఇప్పటికే ప్రారంభ నిల్వలతో కలిపి 14 లక్షల టన్నులు రాష్ట్రానికి చేరుకున్నాయని తెలిపారు. మిగిలిన ఎరువులు సకాలంలో అందించేలా ఆదేశాలు ఇచ్చామని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. "ఉపాధి హామీలో పంట కాల్వల పూడిక తీసేందుకు తక్షణ చర్యలు చేపట్టాం. పొలాల్లో నీటినిల్వ తొలగింపు, తెగుళ్ల నివారణకు రైతులకు సూచనలిచ్చాం. చెరువులు, ప్రాజెక్టుల్లో నీటి సంరక్షణ చర్యలు చేపట్టాం. 17.50 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు సిద్ధం చేయాలని ఆదేశించాం. ఇప్పటికే ప్రారంభ నిల్వలతో కలిపి 14 లక్షల టన్నులు రాష్ట్రానికి చేరుకున్నాయి. మిగిలిన ఎరువులు సకాలంలో అందించేలా ఆదేశాలిచ్చామని వ్యవసాయ శాఖ మాత్యులు అచ్చెన్నాయుడు తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉంది

● రాష్ట్ర హౌసింగ్ సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థ సారథి



**మచిలీపట్నం,జూలై 22 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉందని ప్రజల సంక్షేమము, అభివృద్ధి రెండు కళ్ళుగా పనిచేస్తుందని రాష్ట్ర గృహ నిర్మాణం సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం మంత్రివర్యులు మచిలీపట్నం రహదారులు భవనాలు అతిథి గృహంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ గత ప్రభుత్వం అప్రజాస్వామిక పాలన వలన ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నామని రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు అన్ని విధాల కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్రాన్ని పారిశ్రామికంగా, వ్యవసాయపరంగా, ఉపాధి పరంగా అన్ని రంగాల్లో ఒక భరోసా కల్పించాలని తపనతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను చిత్తశుద్ధితో నెరవేర్చేందుకు కట్టుబడి ఉందన్నారు. ప్రజలకు అందే సౌకర్యాలను ఎలాంటి మోసాలు జరగకుండా బాధ్యతగా అందించాలని రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారన్నారు. ఎక్కడైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగితే తప్పకుండా ప్రజాస్వామ్యాన్ని కాపాడే విధంగా చట్టపరంగా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు బదులిస్తూ మంత్రి టిడ్కో ఇల్లు ఆనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చాలా చక్కగా 80 నుంచి 85 శాతం పూర్తి చేశారని గత ప్రభుత్వం వాటిని పాడుపడేలా చేసిందని తాము త్వరలో వచ్చే ఒకటిన్నర సంవత్సరంలోగా అందుబాటులో ఉన్న ఆర్థిక వనరులను దృష్టిలో ఉంచుకొని ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. మౌలిక వసతులు ఏర్పాటు చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఆ ప్రకారం అన్ని వసతులు కల్పించి ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. పేదల కోసం ప్రకటించిన 20 లక్షల ఇళ్లలో ఇప్పటివరకు 6.80 ఇల్లు నిర్మించారన్నారు. గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ హౌసింగ్ కింద ఇళ్లను మంజూరు చేసిందన్నారు. వాటికి 50 వేల నుంచి 2 లక్షల రూపాయల వరకు లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించిందన్నారు. వాటికి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని, కేంద్ర ప్రభుత్వం నిధులు ఇచ్చినా కూడా గత ప్రభుత్వం ఖర్చు చేయలేదన్నారు. ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ పై విలేకరులు అడిగిన ప్రశ్నకు మంత్రి బదులిస్తూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పరిగణలోనికి తీసుకొని పూర్తిస్థాయి బడ్జెట్ను త్వరలో ప్రవేశపెడతామన్నారు మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో అగ్నిప్రమాదం జరిగి రికార్డులు కాలిపోయిన సంఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి తీవ్రంగా స్పందించి డిజిపిని అక్కడికి పంపించారని, విచారణ జరుగుతుందన్నారు నేరానికి పాల్పడిన వారు ఎంతటి వారైనా సరే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. త్వరలో నేర రహిత ఆంధ్ర ప్రదేశ్ గా రాష్ట్రాన్ని తీర్చి దిద్దుతామన్నారు. రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ పై వచ్చిన ఆరోపణలపై విజిలెన్స్ విచారణ జరుగుతుందన్నారు. పాత్రికేయులకు అక్రిడేషన్లు ఇతర న్యాయమైన కోరికలు రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి ఆమోదించేలా చూస్తామన్నారు. సమాచార శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయుటకు అన్ని విధాల చర్యలు తీసుకుంటామన్నారు. గృహ నిర్మాణ శాఖలో పేదవారికి గృహాలు దక్కేలా చూస్తామని ఎక్కడ అవినీతి అక్రమాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. విలేకరుల సమావేశంలో కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రొండి కృష్ణ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల శ్రేయోభిలాషి డాక్టర్ మల్లికార్జునకు ఏపీఎంపీఏ నేతల శుభాకాంక్షలు



**విజయవాడ,జూలై 22 (వార్తాప్రభ) :** జర్నలిస్టుల సంక్షేమానికి కృషిచేసిన ఐఏఎస్ అధికారి డాక్టర్ మల్లికార్జున ను ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఏ పి ఎం పి ఏ) రాష్ట్ర నాయకులు సోమవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో విశాఖ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు నిర్వహించిన డాక్టర్ మల్లికార్జున అక్కడి జర్నలిస్టుల సంక్షేమానికి విశేష కృషి చేసిన సందర్భంగా ఆయన నేడు బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ గా, వెనకబడిన తరగతుల సహకార సంస్థ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయన కార్యాలయంలో ఏపీ ఎంపీ ఏ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ యాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్ర రాష్ట్ర నాయకులు మత్తి శ్రీకాంత్, అల్లాడ రామాంజనేయులు, పసుపులేటి చైతన్య, కోటేశ్వరరావు లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో ఆరోగ్యశ్రీ సీఈఓ గా, విశాఖ కలెక్టర్ గా సమర్ధవంతమైన బాధ్యతలు నిర్వహించి బీసీ కార్పొరేషన్ కు డైరెక్టర్ గా ప్రతిష్టాత్మకమైన బాధ్యతను చేపట్టిన డాక్టర్ మల్లికార్జున ను ప్రత్యేకంగా అభినందించారు.

# తెలంగాణ ధిక్కార స్వరం దాశరథి: కేసీఆర్..



**హైదరాబాద్,జూలై 22 (వార్తాప్రభ) :** తెలంగాణ సాధన కోసం తాను సాగించిన పోరాట పంథాలో దాశరథి అందించిన స్ఫూర్తి ఇమిడి వున్నదని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు.. తెలంగాణ ఆత్మ గౌరవ ధిక్కార స్వరం, అభ్యుదయ కవి, రచయిత దాశరథి కృష్ణమాచార్య శత జయంతి సందర్భంగా వారందించిన స్ఫూర్తిని స్మరించుకున్నారు. 'నా తెలంగాణ కోటి రతనాల వీణ' అంటూ తన కవిత్వం ద్వారా తెలంగాణ గరిమను ప్రపంచానికి చాటి, తన సాహిత్యం ద్వారా 'తిమిరంతో సమరం' చేస్తూ, నాటి రైతాంగంలో రాచరికానికి వ్యతిరేకంగా సాయుధ పోరాట స్ఫూర్తిని రగిలించిన యోధుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి.. దాశరథి అని కొనియాడారు. తెలంగాణ ఆత్మ గౌరవాన్ని అత్యున్నత శిఖరాల మీద నిలబెట్టే దాశరథి కవిత్వం సాహిత్యం తెలంగాణ భవిష్యత్తు తరాలకు నిత్య స్ఫూర్తి దాయకమని కేసీఆర్ అన్నారు..

## వార్తాప్రభ - పంచాంగం

**23-7-2024 మంగళవారం**

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షఋతువు, జ్యేష్ఠమాసం, కృష్ణపక్షం. ఆషాఢమాసం, శుక్లపక్షం

తిథి : విదియ ప.10.24 వరకు

నక్షత్రం : ధనిష్ఠ రా.8.18 వరకు

వర్జ్యం : రా.2.54-4.19 వరకు

దుర్ముహూర్తం : ప.8.16 - 9.08 వరకు

రా.11.03 నుండి 11.55 వరకు

రాహుకాలం : మ. 3.23 - 5.00 వరకు

మంచి సమయం : లేదు

సూర్యోదయం : 5.41కి

సూర్యాస్తమయం : 6.37కి

వార్తాప్రభ తెలుగు దినపత్రిక
జూలై 1 నుంచి శుభారంభం
క్లాసిఫైడ్స్
రోజుకు రూ.300/- మాత్రమే
మినిమం 1X6 నెలకు : రూ.1999/-
మరిన్ని వివరాలకు :
9347993188, 9666568661
● అమ్మకం
● అద్దెకు
● కంప్యూటర్
● ఫర్నీచర్స్
● స్థలం
● ఆటోమొబైల్స్
● కావలెను
● సర్వీసు

## వార్తాప్రభ - రాశిఫలాలు




12 రాశుల వారు ఎలాంటి పరిహారాలు పాటించాలనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**మేష రాశి ఫలితాలు..** ఈ రాశి వారిలో వ్యాపారులు మంచి లాభాలను పొందే అవకాశం ఉంది. మీ మనస్సు సంతోషంగా ఉంటుంది. ఈరోజు మీరు సామాజిక, మతపరమైన పనులలో సహకరిస్తారు. ఇందుకోసం కొంత డబ్బు కూడా ఖర్చు చేయనున్నారు.

**వృషభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ఏదైనా ప్రత్యేక పని కోసం ఇంటి నుండి బయలుదేరితే, మీ తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకోండి. మీరు అందులో గొప్ప విజయం సాధిస్తారు. మీకు కొత్త ఆదాయ మార్గాలు తెరుచుకుంటాయి.

**మిధున రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ఏదైనా చట్టపరమైన వివాదం నడుస్తుంటే అందులో మీకు కొంత ఒత్తిడి ఉండొచ్చు. ఒత్తిడి కారణంగా, ఈరోజు మీ నిర్ణయం తీసుకునే సామర్థ్యం బలహీనంగా ఉంటుంది. ఈ కారణంగా మీ పని నిలిచిపోవచ్చు.

**కర్కాటక రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు చాలా రంగాల్లో పురోగతి లభిస్తుంది. మీ పెండింగ్ పనులను పూర్తి చేసే అవకాశం ఉంది. ఈరోజు బయటి ఆహారాన్ని తినడం మానుకోవాలి. లేకపోతే మీ ఆరోగ్యం క్షీణించొచ్చు.

**సింహ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో వ్యాపారులకు ఈరోజు ప్రత్యేకమైన ఫలితాలు రానున్నాయి. మీ వ్యాపారంలో కొన్ని కొత్త మార్పులు చేయాల్సి ఉంటుంది. ఇది భవిష్యత్తులో మీకు పెద్ద ప్రయోజనాలను ఇస్తుంది.

**కన్య రాశి వారి ఫలితాలు ..** ఈ రాశి వారిలో వ్యాపారులు చాలా జాగ్రత్తగా ఉండాలి. మీ ఖర్చులు భారీగా పెరగొచ్చు. అయితే మీరు ప్రయాణం చేయాలనుకుంటే తప్పకుండా చేయండి.

**తులా రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో వ్యాపారులకు ఈరోజు చాలా ముఖ్యమైన రోజు. మీరు ఆలోచనాత్మకంగా నిర్ణయాలు తీసుకోవలసి ఉంటుంది. లేకుంటే మీరు సమస్యలను ఎదుర్కోవచ్చు. మీరు కొంత ప్రభుత్వ శిక్షను కూడా పొందొచ్చు.

**వృశ్చిక రాశి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు శత్రువుల పట్ల అప్రమత్తంగా ఉండాలి. అయితే మీరు చాలా ధైర్యంగా ఉండాలి. మీ ఉద్దేశాలలో విజయం సాధిస్తారు. ఈరోజు మీ పిల్లల పట్ల మీ ప్రేమ పెరుగుతుంది. మీ జీవిత భాగస్వామికి బహుమతి ఇవ్వొచ్చు.

**ధనస్సు రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో విద్యార్థులు తమ గురువుల ఆశీస్సులు తీసుకోవాలి. ఈ కారణంగా మీకు మంచి ప్రయోజనాలు చేకూరతాయి. మీ జ్ఞానంతో కొత్తది చేయడానికి ప్రయత్నిస్తారు. ఈ కారణంగా మీ వ్యాపారం అభివృద్ధి చెందుతుంది.

**మకర రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ఆర్థిక పరంగా మంచి లాభాలొస్తాయి. మీ కుటుంబ జీవితంలో సంతోషంగా ఉంటుంది. ఈరోజు మీరు భాగస్వామ్యంతో చేసిన వ్యాపారంలో చాలా లాభాన్ని పొందుతారు. మీ జీవిత భాగస్వామి నుండి ఆనందాన్ని పొందుతారు.

**మీన రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు కష్టాల నుంచి కొంత ఉపశమనం లభిస్తుంది. ఈరోజు ఆరోగ్య పరంగా కొన్ని సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. జీర్ణక్రియ, పొట్టకు సంబంధించిన కొన్ని ఇబ్బందులు రావొచ్చు. మీ వ్యాపారం కోసం కొన్ని కొత్త ప్లాన్‌లు వేస్తారు.

## ఇంద్రపాలెం గ్రామ పంచాయతీ సాధించిన నిర్మల్ గ్రామ పురస్కార్ అవార్డు రూ.5 లక్షలు సద్వినియోగం చేయండి

● కలెక్టరేట్ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మాజీ సర్పంచ్ పలివెల వీరబాబు విన్నపము



**కాకినాడ,జూలై 22 (వార్తాప్రభ) :** కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెం గ్రామ పంచాయతీ 2006 - 2011 కాలంలో నిర్మల్ గ్రామ పురస్కార్ అవార్డు ద్వారా సాధించిన రూ. 5 లక్షలు కేంద్ర ప్రభుత్వ గ్రాంటును సద్వినియోగం చేయాలని కోరుతూ మాజీ సర్పంచ్ పలివెల వీర వెంకట సత్యనారాయణ ( వీరబాబు) సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా పంచాయతీ అధికారి సౌజన్య కు విన్నవించారు. ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ 2006 - 11 మధ్యలో అధికారులు సహకారంతో, గ్రామ ప్రజల భాగస్వామ్యంతో ఇంద్రపాలెం గ్రామం నిర్మల్ గ్రామ పురస్కార్ అవార్డుకు ఎంపికైందన్నారు. అందువల్ల కేంద్ర ప్రభుత్వం నుండి రూ. 5,00,000 స్పెషల్ గ్రాంటుగా మంజూరు అయ్యాయని తెలిపారు. సదరు సొమ్ము జాయింట్ ఖాతాగా సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇంద్రపాలెం బ్రాంచిలో డిపాజిట్ చేయడం జరిగిందన్నారు. తను సర్పంచ్ గా పాలకవర్గం ఉన్న కాలంలో పారిశుద్ధ్య మెరుగుదలకు వాహనాలు, సామాగ్రి కొనాలని తీర్మానం చేసి అనుమతి కొరకు ఉన్నతాధికారులకు పంపామన్నారు. అయితే 2011 ఆగస్టు 22 తో తమ పాలకవర్గం గడువు ముగిసిపోయిందన్నారు. నాటి నుండి రూరల్ తహశీల్దార్ ప్రత్యేక అధికారిగా పాలనా సాగుతుందన్నారు. ఇప్పటికీ ఆ నిధులు బ్యాంకులోనే ఉన్నాయన్నారు. తాజాగా సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇంద్రపాలెం బ్రాంచ్ మేనేజర్ తనకు ఫోన్ చేసి 2024 జూలై నెలాఖరు లోపు బ్యాంక్ ఖాతా లావాదేవీలు జరగనిచో సదరు సొమ్ము రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు వెళ్ళిపోతుందన్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ వారు జోక్యం చేసుకుని నిర్మల్ పురస్కార్ అవార్డు గ్రాంట్ వెనక్కి పోకుండా కాపాడాలన్నారు. అవసరమైతే జిల్లా కలెక్టర్ ఖాతాకు బదిలీ చేసి, తదుపరి ఇంద్రపాలెం గ్రామం లో పారిశుద్ధ్య మెరుగుదలకు ఉపయోగించాలని కోరారు. దీనిపై డిపిఓ సౌజన్య స్పందిస్తూ వెంటనే కలెక్టర్ వారి నోటీసులో ఉంచి గ్రాంట్ సద్వినియోగం చేస్తామని హామీ ఇచ్చారు.

## 175 మంది శారీరక, మానసిక దివ్యాంగులకు స్కూల్ బ్యాగులు పంపిణి

● ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ విజయవాడ ఈస్ట్ నూతన అధ్యక్షురాలిగా డాక్టర్ పి.రేవతి



**విజయవాడ,జూలై 22 (వార్తాప్రభ) :** సామాజిగ సేవా కార్యక్రమాలే ధ్యేయంగా ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ విజయవాడ ఈస్ట్ ముందడుగు వేస్తుందని క్లబ్ నూతన అధ్యక్షురాలు డాక్టర్ పి.రేవతి అంబారు. నగరంలోని ఎన్ఏసి కళ్యాణ మండపం లో ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ విజయవాడ ఈస్ట్ నూతన కార్యవర్గం బాధ్యతలు తీసుకుంది. 2024-25 సంవత్సరానికి గాను కార్యవర్గం ఏకగ్రీవం అయ్యింది. డాక్టర్ పి.రేవతితో పాటు, ప్రధాన కార్యాదర్శి గా డాక్టర్ డి.అరుణ, ఇతర కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారోత్సవం చేసారు. పూర్వ అంతర్జాతీయ కోశాధికారి సరిత ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా శారీరిక, మానసిక వికలాంగులైన 175 విద్యార్థులకు డాక్టర్ పి. రేవతి ఉచితంగా స్కూల్ బ్యాగులు పంపిణి చేశారు.

పోతిన కుమార్
సెల్ : 6300148993
9014094388
విజయ మిల్క్ పార్లర్
కుమార్ మిల్క్
విన్నకోటవారి చౌక్, విజయవాడ-1
మా వద్ద విజయవారి పాలు, పాల పదార్థములు అర్ధరుపై సప్లయి చేయబడును.
డోర్ డెలివరీ సౌకర్యము కూడా కలదు
VIJAYA

## నారా లోకేష్ యువజన ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం : సీఎం చంద్రబాబు



**కాకినాడ,జూలై 22 (వార్తాప్రభ) :** నారా లోకేష్ యువజన ఫౌండేషన్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ పార్టీ కార్యాలయంలో నారా చంద్రబాబు నాయుడును ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు మర్యాదపూర్వకంగా కలిశారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సేవా కార్యక్రమాలను సుబ్బు వివరించారు. ఈసందర్భంగా భువనేశ్వరి జన్మదినం సందర్భంగా లక్ష మొక్కలు నాటే కార్యక్రమ గోడపత్రిక ఆవిష్కరణ చేశారు. చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ఫౌండేషన్ సభ్యులు అందరూ పేద ప్రజలకు అండగా ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఫౌండేషన్ ప్రత్తిపాడు నియోజకవర్గం అధ్యక్షులు అడపా జగదీష్,రూరల్ ఫౌండేషన్ అధ్యక్షులు మండపాక నాగబాబు, ఫౌండేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గొర్ల కిరణ్ కుమార్, ముమ్మిడివరం వాస్తవ్యులు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యానికి నిలువుటద్దంలా.. విశాఖ సంసిద్ధ్ ఇంటర్నేషనల్ స్కూలులో ఎన్నికల ప్రక్రియ



**విశాఖపట్నం,జూలై 22 (వార్తాప్రభ) :** సాధారణ ఎన్నికలలో నోటాతో సహా నూటికి నూరు శాతం పోలింగ్ కై భారత ఎన్నికల కమిషనర్ నెలల తరబడి ఎంతగా పాటుపడుతున్నదో మనమందరం చూస్తున్నాం. ఈ నేపథ్యంలో విశాఖపట్నం గాజువాక బీహెచ్ఈఎల్ ప్రాంతంలోని సంసిద్ధ్ ఇంటర్నేషనల్ స్కూల్ లో రెండు రోజులు పాటు ప్రజాస్వామ్యానికి నిలువటద్దంలా విద్యార్థి సంఘ ఎన్నికలు జరిగాయి. హెడ్ బాయ్, హెడ్ గర్ల్, డిప్యూటీ హెడ్ బాయ్, డిప్యూటీ హెడ్ గర్ల్ స్థానంతో పాటు పాఠశాల కౌన్సిల్ కు జరిగిన ఎన్నికల్లో 5వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఉన్న విద్యార్థిని విద్యార్థులు రహస్య పద్ధతిలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. తొలతగా ఆరో తరగతి విద్యార్థిని చి. వేదుల కృత్తిక (నిమ్మరాజు) తన ఓటు వేసి పోలింగ్ ప్రక్రియకు శ్రీకారం చుట్టడం జరిగింది. మరుసటి రోజు స్ట్రాంగ్ రూములను తెరిచి ఓట్ల లెక్కింపు జరిపించారు. ఈ ఎన్నికల్లో అర్. తనుష్ (హెడ్ బాయ్) రేవతీ శేషాద్రి (హెడ్ గర్ల్)హరి కీరత్ సింగ్ (డిప్యూటీ హెడ్ బాయ్) కావ్యా (డిప్యూటీ హెడ్ గర్ల్)గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ గవర్నింగ్ మాజీ సభ్యులు నిమ్మరాజు చలపతి రావు మాట్లాడుతూ విజేతలతో పాటు స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. ప్రజాస్వామ్యం పరెడివిల్లా లంటే నూటికి నూరు శాతం ఎన్నికలు అవసరం అన్నారు. ఇందుకు పాఠశాల స్థాయిలో అవగాహన కల్పించేందుకు విద్యాసంస్థలలో ఇలాంటి ఎన్నికలు ఎంతో అవసరమన్నారు. ఈ సందర్భంలో స్కూలు ప్రిన్సిపల్ శ్రీమతి జి భారతి మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో మరో ప్రపంచం చూసేందుకు ఏ విధంగా ముందడుగు వేయాలో విద్యార్థి దశలోనే శిక్షణ ఇస్తున్నామని ఈ ప్రక్రియ పాఠశాల నిబద్ధతకు నిదర్శనంగా నిలువగలదన్నారు. యువ అభ్యాసకాలతో బాధ్యత పౌర కర్తవ్యాన్ని పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు చాలా ముఖ్యమని తాము భావిస్తున్నామన్నారు. ఇలాంటి ప్రక్రియలలో తమ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు వీరిలో అంకితభావంతో విద్యార్థులకు మార్గదర్శకాలుగా నిలుస్తున్నారని భారతి అన్నారు. వైస్ ప్రిన్సిపల్ ఆర్ఎస్ శెట్టి, కోఆర్డినేటర్ ఎం శ్రీనివాసరావు తదితరులు ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించారు.

## శాంతికి భద్రత క్షీణించిందా?

● ఏపీ బీజేపీ సీనియర్ నాయకులు ఎన్ సూరిబాబు



**విస్సన్నపేట,జూలై 22 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో కూటమి పాలనలో శాంతి భద్రతలు క్షీణించాయి అని వి ఎస్ రెడ్డి చెప్పటంలో పరమార్థం శాంతికి రక్షణ లేదు అని ద్వంద అర్థంతో చెప్పినట్లుగా ఉన్నదని ఏపీ బీజేపీ జిల్లా సీనియర్ నాయకులు ఎన్ సూరిబాబు ఎద్దేవా చేశారు. గతాన్ని మర్చిపోయి అపరిచితుడు వలె ఒకే మనిషి పలు పాత్రలు పోషించడం దురదృష్టకరమన్నారు. ఊసరవెల్లి రాజకీయాలు ఏ ఎండకు ఆ గొడుగు పట్టటం వంటి నీచ సంస్కృతి మాకు లేదన్నారు. అన్ని రకాల పరీక్షలు జరిపి వాస్తవాలపై శ్వేత పత్రం విడుదల చేయాలి అన్నారు.

## వర్షాలకు దెబ్బతిన్న రహదారుల సమస్యలను పరిష్కరించండి..

● నేతాజీ నగర్ లో సిసి రోడ్లు నిర్మించాలని స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కి వినతి పత్రం అందజేసిన నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్

**హైదరాబాద్,జూలై 22 (వార్తాప్రభ) :** శేరిలింగంపల్లి, గచ్చిబౌలి డివిజన్, నేతాజీ నగర్ కాలనీలో పలు రోజులుగా విస్తారంగా కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతమైన నేతాజీ నగర్ కాలనీలో రోడ్లు నడవడానికి కూడా పనికిరానంతగా అధ్వానంగా తయారయ్యాయి. కాలనీలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సందర్భంగా నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ కాలనీలోని రహదారుల స్థితిగతులపై స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కి వివరిస్తూ ప్లాట్ నెంబర్ 316 నుండి 386వరకు, 389 నుండి 403 వరకు, 608 నుండి 601వరకు, 563 నుండి 576 వరకు, 536 నుండి 547 వరకు, 286 నుండి302 వరకు గల రహదారుల మరమ్మతు నిర్వహించాలని, సిసి రోడ్ల నిర్మాణం జరగాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే కాలనీలోని అన్ని సమస్యలకు రహదారులు గాని, డ్రైనేజీ వ్యవస్థ గాని మంచినీటి వ్యవస్థ గాని పరిష్కారం దిశగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కే నరసింహ యాదవ్ ,సుభాష్ ముదిరాజ్ మరియు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

Satish : 8019483304 - Ranga : 9247284050
దివ్యసాయి ఎలక్ట్రికల్స్
DIVYASAI ELECTRICALS
WHOLESALE & RETAIL ELECTRICAL GOODS
Opp. Steel Palce, Samarangam Chowk, Main Road, Vijayawada - 520 001
VIHAN GM legrand FINECAB

## ఘనంగా దాశరథి జయంతి



**కృత్తివెన్ను,జూలై 22 (వార్తాప్రభ) :** ప్రముఖ భారతీయ తెలుగు కవి శ్రీ దాశరథి కృష్ణమాచార్య జయంతి సందర్భంగా పల్లెపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు కొప్పినీడి సూర్య ప్రకాష్ ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. మండల విద్యా శాఖాధికారి ప్రసాద రావు మాట్లాడుతూ రాష్ట్ర,కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతులు గెలుచుకున్న గొప్ప కవి అని కొనియాడారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు జె రాజ్య లక్ష్మి, ఏసు బాబు, జి రాజ్య లక్ష్మి, మురళీ కృష్ణ మొదలగు వారు పాల్గొన్నారు.

## మున్సిపల్ షాపుల్లో అక్రమ వ్యాపారాలు

● నిబంధనలకు విరుద్ధమంటూ అద్దెదారుల ఫిర్యాదు



**పెడన,జూలై 22 (వార్తాప్రభ) :** పట్టణంలోని మహాత్మా గాంధీ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లో నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న వ్యాపారాలను అరికట్టాలని షాపింగ్ కాంప్లెక్స్ అధికారులు మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని మహాత్మా గాంధీ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లో అద్దెదారులు కమిషనర్ వెంకటరామయ్య కు వినతిపత్రం అందజేశారు. సోమవారం నాడు మున్సిపల్ కార్యాలయంలో ప్రజా సమస్యల ఫిర్యాదు వేదికను అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా వీరంతా కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. తాము షాపులను నిబంధన ప్రకారమే నడుపుకుంటున్నామని కొంత మంది అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తూ అక్రమంగా వ్యాపారాలు చేసుకుంటున్నారని ఎనిమిది మంది షాపు యజమానులు ఆరోపించారు. వీరు చేసే పనులకు ట్రాఫిక్ కు అంతరాయం కూడా కలుగుతుందని అన్నారు. వెంటనే ఈ అక్రమ వ్యాపారాలను అరికట్టాలని కోరారు. వహబ్ ఖాన్ ఊసా జనార్ధన రావు రామకృష్ణ శివ నాగరాజు లక్ష్మణరావు వెంకటేశ్వరమ్మ కమ్మగంటి వెంకటేశ్వరరావు మోహన్ తదితరులు ఫిర్యాదు పత్రంలో సంతకాలు చేశారు

## విశ్రాంతి ఉపాధ్యాయులు బి. వెంకట రమణారెడ్డికి ఘన సత్కారం





**గూడూరు,జూలై 22 (వార్తాప్రభ) :** స్థానిక శ్రీ సరస్వతీ శిశు మందిరం పాఠశాలలో గురు పౌర్ణమి (వ్యాస పౌర్ణమి) సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులు అయిన బి.వెంకట రమణారెడ్డి ని ఘనంగా సన్మానం చేయటం జరిగింది . ఈ సన్మాన కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు మల్లెమాల మురళి రెడ్డి సహ కార్యదర్శి మయూరి శ్యామ్ యాదవ్ మరియు సన్మాన గ్రహీత వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ వ్యాసభగవాని విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమములో పాఠశాల సమితి సహ కారదర్శి యస్ .వి .యల్ .ప్రసాద్, సి.హెచ్ .వెంకట రమణయ్య, ఆర్. రవిచంద్ర రెడ్డి,రూపేష్ రెడ్డి, ఆర్. వి.రావు , ప్రధానచార్యులు వి.రంగ నాయకులు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని జయప్రదం చేశారు.

## సాయిబాబా దేవాలయానికి వెండి ఆభరణాలను బహుకరించిన ఎన్ ఆర్ ఐ ముప్పా భావన



**హనుమాన్ జంక్షన్,జూలై 22 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ లోని షిరిడి సాయి బాబా మందిరం కు వ్యాపారవేత్త ముప్పా శ్రీనివాసరావు సత్యవతి దంపతుల కుమార్తె భావన ఎన్ ఆర్ ఐ అందించిన రూ 2,03 లక్షల విలువచేసే 2 కిలోల వెండి వస్తువులు అష్టలక్ష్మి పళ్ళెం, దశావతారాల బక్కెట్ ను ఆదివారం బహూకరించారు. ఈ కార్యక్రమంలో మూప్పా వేంకటేశ్వరరావు, చైర్మన్ కొల్లి వెంకట్రావ్, వడ్డిల్లి లక్ష్మి , అర్చకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాతలు ముప్పా శ్రీనివాసరావు సత్యవతి దంపతులను ఆలయ చైర్మన్ కొల్లి వెంకట్రావ్ దంపతులు ఘనంగా సన్మానించి షిరిడి సాయి చిత్ర పటాన్ని బహూకరించారు.

## వీరవల్లి సాయిబాబా ఆలయంలో అన్నదాన కార్యక్రమం



**హనుమాన్ జంక్షన్,జూలై 22 (వార్తాప్రభ) :** గురు పౌర్ణమి సందర్భంగా వీరవల్లి షిరిడి సాయిబాబా ఆలయంలో బాబా వారికి పంచామృత తొమ్మిది రకాల పండ్ల రసాలతో అభిషేకం, అష్టోత్తరం, అమ్మవారికి శాకాంబరి అలంకరణ కుంకుమార్చన తేలప్రోలు భజన సమాజం వారిచే షిరిడి సాయి గానామృతం జరిపించారు. 11 గంటల నుండి 1800 మంది భక్తులకు అన్న సమారాధన తో పాటు అర్చకులు శ్రీనివాసరావు తీర్థ ప్రసాదాలు అందజేయడం జరిగింది. ఈ పూజలలో ఆలయ కమిటీ సభ్యులు కోడేబోయిన బాబీ, రావిఈశ్వర్, తవ్వ ఆదిలక్ష్మి, గుత్తానాగమణి, లంక బేబీ సరోజినీ, లంక పద్మశ్రీ, సాయి కృష్ణ, తుమ్మల భాను తదితర భక్తులు పాల్గొన్నారు.

## కంచన పల్లి కస్తూర్బా పాఠశాలను సందర్శించిన కలెక్టర్ హనుమంత్ జడంగే, ఎమ్మెల్యే మందుల సామేలు



**అడ్డగూడూరు: జూలై 22 (వార్త ప్రభ)**అడ్డగూడూరు మండల పరిధిలోని కంచనపల్లి గ్రామంలో లో కస్తూర్బా గాంధీ పాఠశాల సదుపాయాలను పరిసరాలను పరిశీలించిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ జండగే, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు. విద్యార్థులతో ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ కస్తూర్బా స్కూల్లో భోజన వసతులపై మౌలిక సౌకర్యాలు గురించి విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ కస్తూర్బా స్కూల్లో సరిపడా ఉపాధ్యాయులు లేరని, కనీస మౌలిక సదుపాయాలు మరుగుదొడ్లు , స్నానపు గదులు లేవని , కలెక్టర్ ను ఎమ్మెల్యేలను కోరారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే,కలెక్టర్, విద్యార్థులకు వండి పెడుతున్న బియ్యాన్ని పరిశీలించి ఉపాధ్యాయులు చదువుతోపాటు నాణ్యమైన భోజనం మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రతి ఒక్క ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలన్నారు . అనంతరం కలెక్టర్, ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు త్వరలో మెరుగైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఓ ప్రశాంత్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ రాధ, ఎస్ఓ సరిత,తహసిల్దార్ శేషగిరిరావు, ఎంపీడీవో శంకరయ్య, ఎంపీ ఓ ప్రేమలత, వైద్యాధికారి ప్రవీణ్ కుమార్,కస్తూర్బా ప్రిన్సిపాల్ సరిత , ఉపాధ్యాయులు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### మూసి లో చెక్ డ్యాం స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే మందుల సామేలు



అడ్డగూడూరు మండలం మానాయికుంట గ్రామమలో మూసి వాగు ప్రహాక ప్రాంతంలో చెక్ డ్యామ్ లు నిర్మించుటకై స్థలం పరిశీలించిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ఈ సందర్భంగా మాట్లాడుతూ ముసి నది పరివాహక ప్రాంతంలో నీరు వృధా కాకుండా చెక్ డ్యాములు కట్టినట్లయితే రైతంగానికి వేలాది ఎకరాలకు ఆయకట్టు ఉపయోగపడుతుందన్నారు. అతి తొందరలో మూసి పరివాహక ప్రాంతంలో ఉన్న రైతంగానికి నీరు అందించే ప్రయత్నం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిఇ సత్యనారాయణ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య యాదవ్, కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, వైస్ చైర్మన్ చేడే చంద్రయ్య , ఇటికాల చిరంజీవి, మాజీ సర్పంచ్ జోజి, బాలెంల సైదులు, మందుల సూర్య, బొమ్మగాని లక్ష్మయ్య బాలెంల సాగర్ , చెరుకు వెంకన్న, ఎండి జహంగీర్, మెడబోయిన శ్రీను , శ్రీశైలం, నాగరాజు, లింగమల్లు , శ్రీను ,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు మానుకోవాలి- సి ఐ టి యు డిమాండ్




**కామారెడ్డి, జులై 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు మానుకోవాలి సి ఐ టి యు డిమాండ్ ఈ ధర్నాకు సిఐటియు నాయకుడు ప్రభాకర్ అధ్యక్షతన వాయించారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆశా వర్కర్లు కామారెడ్డి కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా చేయడం జరిగింది. ఆశ వర్కర్ జిల్లా అధ్యక్షురాలు ఇంద్ర, జిల్లా కార్యదర్శి రాజశ్రీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆశ వర్కర్ పర్మిట్ చేస్తానని మెనో పోస్ట్ లో పెట్టడం జరిగింది. ప్రజా పాలన పేరు తోటి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు దాటుతున్న ఆశా కార్మికుల సమస్యలు మాత్రం పరిస్కరించడం లేదు అలాగే ఆశ వర్కర్ల పట్ల చిన్న చూపు చూస్తుంది కనీస వేతనం 18000 ఇవ్వాలని పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని అదన పనులు చేయించవద్దని అధికారుల ఒత్తిళ్లు మానుకోవాలని ఆశ వర్కర్లు ప్రమాదవశాత్తు చనిపోతే వారి కుటుంబానికి 5 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఆశ వర్కర్లు 24 గంటలు పని చేస్తున్న వారికి ఓటి కట్టివ్వాలి కరోనా టైంలో ప్రజలంతా ఇంట్లోకి పరిమితమైన ఆశ వర్కర్లు మాత్రం ప్రజలకు సేవ చేసి ప్రజలను కాపాడిన చరిత్ర గుర్తించి ఇండియన్ గ్లోబ్ సంస్థ పంచ ఆరోగ్య హెచ్ డబ్ల్యు ఓ ఆశా వర్కర్లకు అవార్డు ప్రకటించింది. కానీ కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఆశ వర్కర్ల పట్ల చిన్నచూపు చూస్తుంది ఇప్పటికైనాఆశ వర్కర్లు న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని లేనిపక్షంలో సిఐటియూ ఎంతటి పోరాటమైన చేస్తామని దీనికి కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించవలసి ఉంటుందని వారి డిమాండ్ చేశారు.

## బీసీ డిక్లరేషన్ ని వెంటనే అమలుపరచాలి

**మల్కాజిగిరి :జులై 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




గతంలో కామారెడ్డి ఎన్నికల సభలో బీసీ డిక్లరేషన్ ని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 100 రోజుల్లో అమలు పరుస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, అధికారాన్ని అందుకున్న రేవంత్ రెడ్డి బీసీ డిక్లరేషన్ ను అటక ఎక్కించారని బీజేపీ సీనియర్ నాయకుడు వీ కే మహేష్ అన్నారు. అందుకు నిరసనగా సోమవారం మల్కాజ్ గిరి భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా మల్కాజ్ గిరి తాసిల్దార్ కి బీసీ డిక్లరేషన్ ని వెంటనే అమలుపరచాలని, ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీ కే మహేష్, జిల్లా అధ్యక్షులు జే వీ ఎన్ మంగేష్, కార్పొరేటర్లు రాజ్యలక్ష్మి, సునీత యాదవ్, డీ. ఎన్ వెంకటేష్, విఠోబా,ధనలక్ష్మి, గౌలికర్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. మోర్చా అసెంబ్లీ కన్వీనర్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

## బీసీ డిక్లరేషన్ తక్షణమే అమలు చేయాలి!!

- కుల గణన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి
- ఎమ్మార్వోకు వినతిపత్రం అందించిన బిజెపి నాయకులు



**పెద్దపల్లి/ పాలకుర్తి: జూలై 22 (వార్తాప్రభ ప్రతినిధి)**బీసీ డిక్లరేషన్ తక్షణమే అమలు చేయాలి అని డిమాండ్ చేస్తూ పాలకుర్తి మండల రెవెన్యూ అధికారికి వినతిపత్రం అందజేశారు ఆ మండల బిజెపి నాయకులు. కుల గణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి అని విజ్ఞప్తి పత్రంలో కోరినట్లు వివరాలు తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు అవుతున్నా ఎందుకు బీసీ డిక్లరేషన్ హామీని అమలుచేయడం లేదని విమర్శించారు. బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో రాబోవు రోజుల్లో పోరాటం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. విజ్ఞప్తి పత్రం అందజేసిన వారిలో పాలకుర్తి మండల బిజెపి నాయకులు బాలసాని మల్లేశం, తిప్పని రాజకుమార్, కదారి నరసయ్య, నగేష్, గోపు రామన్న, శంకరయ్య, శంకర్, గట్టయ్య, తిరుపతి, కుమార్, శ్రీనివాస్, సాగర్ తదితరులు ఉన్నారు.

## నల్ల బంగారం నేలలో నూటొక్క "చీకటి" దందాలు!!

- సింగరేణి "క్వార్టర్"కు లకారం సమర్పయామి
- "ఆర్జీ వన్"లో ఓ ఎర్రజెండా నాయకుని బ్రోకర్ దందా
- వత్తాసు పలుకుతూ... సహకారం అందిస్తున్న ఓ అధికారి
- బ్యాక్ ప్యాకెట్లలో కరప్షన్ అమౌంట్




**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 22 (వార్తాప్రభ ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్రానికి తలమానికమైన సింగరేణి సంస్థలో నూటొక్క "చీకటి" దందాలు రాజ్యమేలుతున్నాయి. ఇంకా కార్మిక సంఘం నేతలు, వత్తాసు పలికి లంచాలు తీసుకునే అధికారుల బ్రోకర్ దందాలు రోజుకొకటి వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా సింగరేణి రామగుండం రీజియన్ వన్ పరిధిలోని ఓ ఎర్ర జెండా కార్మిక నేత కార్మికులకు నచ్చిన క్వార్టర్ ఇప్పిస్తానని, క్వార్టర్ల లోకేషన్ చేంజ్ చేపిస్తామని ఒక్కొక్క ఫైలుకు లకారం చొప్పున లంచం తీసుకుంటున్నాడని విశ్వసనీయ సమాచారం. సదరు ఆశావహుని వద్ద చికెన్, మటన్, నచ్చిన మందు దావతులతో పచ్చ నోట్లను సైతం దోచేస్తున్నారు. ఇతని బ్రోకర్ దందాలకి ఒక ఉన్నత అధికారి పూర్తి సహకారం అందిస్తూ బ్యాక్ ప్యాకెట్లలో కరప్షన్ అమౌంట్ జమ చేస్తున్నాడని వినికిడి. సంబంధిత అంశంపై విజిలెన్స్ ఎంక్వయిరీ జరిపి అధికారిని డిస్మిస్ చేసి, కార్మిక నేతపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలనేది బాధితుల డిమాండుగా తెలియవస్తున్నది. చూద్దాం... బాధితులు ఏ విధంగా బయటకు వస్తారో? ఎలా ఫిర్యాదు చేస్తారో? సింగరేణి యాజమాన్యం సైతం ఏ విధంగా స్పందిస్తుందో.

## వాసుదేవ ఆశ్రమంలో గురుపౌర్ణమి సందర్భంగా తల్లిదండ్రులకు పాద పూజ



**కుత్బుల్లాపూర్ జూలై 22 (వార్తాప్రభ) :** సూరారం కాలనీ వాసుదేవ ఆశ్రమంలో గురుపూర్ణిమ సందర్భంగా ఆదివారం ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం గీత శ్రీధరాచార్యుల సమక్షంలో పలు కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భాగంగా హనుమాన్, సాయిబాబా విగ్రహాలకు ఉదయం నుండి సుప్రభాత సేవతోపాటు పాలభిషేకం, షోడశ పూజ హనుమాన్, సాయి చాలీసా పారాయణము కార్యక్రమాలను నిర్వహించారు, సాయంత్రం చిన్నారులచేత వారి తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆధ్యాత్మిక గురూజి ఋషి ప్రభాకర్ శిష్యులు ఆధ్యాత్మికవేత్త డి రాజు గురువును, శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ లను గురుపౌర్ణమి పురస్కరించుకొని గురు సత్కారం, పాదపూజ కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మికవేత్త డి రాజు గురువు పిల్లల చేత ప్రతిజ్ఞ చేయించారు. తల్లిదండ్రుల పట్ల ఎల్లప్పుడూ భక్తిశ్రద్ధలతో ఉంటామని, వారు చెప్పే మాటలు వింటామని, సద్బుద్ధితో ప్రవర్తిస్తామని తల్లిదండ్రుల సుముఖముగా ప్రమాణం చేయించారు. అనంతరం శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ అజ్ఞాన అంధకారాలను తొలగించేవాడే గురువని, మనకు ఆది గురువులు తల్లిదండ్రులే అని, ఈ సందర్భంగా వారిని పూజించుకోవడం సర్వోత్తమమని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసుదేవ ఆశ్రమం ఆలయ ధర్మకర్త బ్రహ్మానంద రావు ఒకులాదేవి, సీనియర్ జర్నలిస్టు సర్వేపల్లి రమేష్ కుమార్, హనుమంతరాయ శర్మ, హరి రాఘవేంద్ర, సాయి శ్రీజ, కార్తీకాచార్యులు, సూర్యనారాయణ, రామకృష్ణ, పద్మావతి, శంకర్రావు, భారతి, కమలమ్మ, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ - ఎన్.యుజే) నూతన జిల్లా కమిటీ ఎంపిక

- జిల్లా అధ్యక్షులుగా పంతం సురేందర్ నియామకం



**తొర్రూర్, జూలై 22(వార్తా ప్రభ):**తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ బుద్ధ భవన్ లో తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కదిరి వెంకటరమణ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేంద్రనాథ్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ (టీజేఏ-ఎన్. యుజే) నూతన జిల్లా కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల, శ్రేయస్సు కోసం నిరంతరం పని చేస్తూ, సంఘాన్ని జిల్లాలో బలోపేతం చేయాలని సూచించారు. జర్నలిస్టులుగా అర్హత ఉన్న ప్రతి వ్యక్తికి హెల్త్ కార్డులు, అక్రిడేషన్ కార్డులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేసే విధంగా సంఘం నిరంతరం జర్నలిస్టుల హక్కుల కోసం కృషి చేయాలన్నారు. నిజాన్ని నిర్భయంగా రాసే జర్నలిస్టులకు, సమాజంలో ఎలాంటి అవంతరాలు ఎదురైతే, వాటిని పరిష్కరించే దిశలో, సంఘ నాయకులు పనిచేయాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం నూతన మహబూబాబాద్ జిల్లా కమిటీని ఎంపిక చేయడం జరిగింది. తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా పంతం సురేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా మేకరబోయిన నాగేశ్వర్, ఉపాధ్యక్షులుగా గాడిపల్లి సందీప్, సహాయ కార్యదర్శిగా పల్లె దేవేందర్, కోశాధికారిగా చెలిమెల్ల గణేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా, చౌడారపు శ్రీనివాస్, అనంతుల రామయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులుగా తాళ్లపల్లి మల్లేష్, గుగులోతు రమేష్, బూరుగు శ్రీకాంత్, గాదె కృష్ణ, మహమ్మద్ అదిల్ అన్వర్ లను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేస్తామన్నారు.

## ఎమ్మెల్సీ ని కలిసిన తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ నాయకులు



**దుండిగల్ జూలై 22 (వార్తా ప్రభ)** : తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ నాయకులు ఎమ్మెల్సీ, శంభీపూర్ రాజు ని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి తమ కులానికి ఎన్నో రకాల హామీలు ఇచ్చినా కాంగ్రెస్ గవర్నమెంట్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ముదిరాజ్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలసిందిగా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కొరారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించి వారి హామీలను ప్రభుత్వానికి చేరే వరకు కృషి చేస్తానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో చినంగి వెంకటేశం ముదిరాజ్, సత్యనారాయణ, ఏంబరి ఆంజనేయులు, శ్రీనివాస్, అశోక్ కుమార్, సురేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వార్త ప్రభ
# హైదరాబాద్

## "ఫోర్స్ నైన్" సెక్యూరిటీ అండ్ కన్సల్టెన్సీ సర్వీసెస్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్ జూలై 22 (వార్తాప్రభ) :** జీడిమెట్ల డివిజన్ విమానపురి కాలనీలో అనిల్ జేమ్స్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "ఫోర్స్ 9" సెక్యూరిటీ అండ్ కన్సల్టెన్సీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ నూతన కార్యాలయాన్ని సోమవారం ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యాలయాల భద్రత వంటి వాటిలో సెక్యూరిటీ సర్వీసెస్ పాత్ర ఎంతో గొప్పదని మంచి సర్వీసును అందించి ఫోర్స్ నైన్ మంచి పేరును గడించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలు డివిజన్ల అధ్యక్షులు పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, నాయకులు కుంట వేణు, నార్లకంటి శ్యామ్ సుందర్, బలరాం, కిరణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి బోనం సమర్పించిన జోగిని వైష్ణవి, గంగుల అంజలి యాదవ్



**కూకట్ వల్లి, జులై 22 (వార్తాప్రభ):**తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిగా అయిన బోనాల పండుగను తెలంగాణ ప్రభుత్వం 2014 నుండి రాష్ట్ర పండుగగా నిర్వహిస్తుంది అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో బోనాలను పెద్ద ఎత్తున నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. ఆషాడ మాసం లో అంగవంగా వైభవంగా నిర్వహించే బోనాల పండుగను మూడవ ఆదివారం శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి బోనాలు సమర్పించిన జోగిని వైష్ణవి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్.ఈ సందర్భంగా అంజలి యాదవ్ మాట్లాడుతూ అమ్మవారి కృప కటాక్షాల వల్ల రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో చల్లగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో కష్టపడే కార్యకర్తలకు సముచిత స్థానం దక్కుతుంది

**-మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంచార్జీ పట్నం సునీతా రెడ్డి**



**కూకట్ పల్లి, జులై 22 (వార్తాప్రభ):**కూకట్ పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అందరికీ అవకాశాలు వస్తాయని ఎవరూ నిరుత్సాహ పడవద్దని మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జ్ పట్నం సునీతా రెడ్డి అన్నారు. మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మూసాపేటలోని శ్రీనల్లపోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ గా ఎల్లేష్ యాదవ్ ఇతర కార్యవర్గ సభ్యులు ఇటీవల ప్రమాణ స్వీకారం చేశారు. ఈ మేరకు హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి పోరాట పటిమతోనే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందన్నారు. పార్టీ మీద ప్రతి కార్యకర్తకు హక్కు ఉందన్నారు. పార్టీలో ప్రతి ఒక్కరికి అవకాశం వస్తుందన్నారు. బండి రమేష్ మాట్లాడుతూ ఆలయాలు ఆధ్యాత్మిక సేవా కేంద్రాలుగా ఉండాలన్నారు.ఆలయాల్లో ఎలాంటి రాజకీయాలకు తావు లేదన్నారు. నియోజకవర్గంలో ఎండోమెంట్ పరిధిలో 25 ఆలయాలు ఉన్నాయని, వీటన్నిటికీ త్వరలోనే కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ పండుగ ఇప్పుడే ప్రారంభమైందని, మున్ముందు ఇలాంటి పండగలు ఎన్నో జరుగుతాయన్నారు. ఆలయాలను మరింత అభివృద్ధి చేయాలని రమేష్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం పుష్పా రెడ్డి, ఏ, బి బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, వేణు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, లక్ష్మయ్య, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, తూము సంతోష్, రాఘవేంద్ర, సతీష్ గౌడ్, రేష్మ కార్యవర్గ సభ్యులు సుధాకర్, స్వరూప ముదిరాజ్, సత్యనారాయణ, కరక నర్సింగరావు, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## బంగ్లాదేశ్ 'పాఠం'.. భారత్‌కు కూడా!!

భారత దేశానికి అత్యంత మిత్రపక్షంగా ఉన్న బంగ్లాదేశ్.. మన దేశ సరిహద్దులను పంచుకోవడమే కాదు.. మన సంస్కృతి, సంప్రదాయాలను కూడా పంచుకుంటున్న విషయం తెలిసిందే. పేరుకు ముస్లిం కంట్రీ అయినా.. బౌద్ధానికి, జైన మతాలకే కాదు.. హిందూత్వకు గత మూడు దశాబ్దాల కాలంలో బంగ్లాదేశ్ ప్రాధాన్యం ఇస్తోంది. అంటే.. ఒకరకంగా.. భారత్‌కు పొరుగు దేశం మాత్రమే కాదు.. మిత్ర దేశం కూడా. అయితే.. గత నాలుగు మాసాలుగా ఇక్కడ జరుగుతున్న రిజర్వేషన్ రగడ.. నింగి నంటిన విషయం... పోలీసులకు-ఉద్యమకారులకు మధ్య పెద్ద ఎత్తున వివాదాలు చెలరేగిన విషయం తెలిసిందే.దీనికి కారణం.. రిజర్వేషన్లను రాజకీయాలకు ముడిపెట్టి.. పెంచుకుంటూ పోవడమే. తాజాగా బంగ్లాదేశ్ సర్వోన్నత న్యాయస్థానం సంచలన తీర్పు ఇవ్వక ముందు వరకు కూడా.. దేశంలో రిజర్వేషన్లను గమనిస్తే.. రాజకీయ ప్రాపకం ఎంతుందో అందరికీ తెలు స్తుంది. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా నాయకులు వేసిన.. రిజర్వేషన్ పాచికలు.. గత రెండు దశాబ్దాలుగా.. దేశాన్ని అట్టుడికిస్తు న్నాయి. ఈ నేపథ్యంలోనే కొన్నాళ్లుగా దేశంలో హింస చెలరేగింది. ఉద్యోగాలకు సంబంధించిన రిజర్వేషన్లపై ఉద్యోగులే రంగంలో కి దిగి తెలిపిన నిరసన, ఆందోళనలు తీవ్ర రూపం దాల్చాయి. దీంతో ప్రధాని హసీనా నేతృత్వంలోని ప్రభుత్వం ఆర్మీని రంగంలోకి దింపి.. ఆందోళన కారులను అణచి వేసింది.అయినా.. ఉద్యమ కారులు శాంతించలేదు. రిజర్వేషన్లను ఎత్తేయాలని.. ఉన్న తక్కువ ఉద్యోగాలను రాజకీయ ప్రాపకంతో కొంద రికే కేటాయిస్తే.. మా పరిస్థితి ఏంటని లక్షల మంది ఢాకా వీధుల్లో అర్ధనగ్న ప్రదర్శన చేసిన ఘట్టం జాతీయ స్థాయిలోకాదు.. అంతర్జాతీయ స్థాయిలో కూడా దుమారం రేపింది. కర్ఫ్యూ పెట్టినా.. కాల్పులు జరిపి.. 110 మందికిపైగా ఆందోళన కారులను కాల్చి చంపినా.. వారు వెనక్కి తగ్గలేదు. మొత్తానికి రిజర్వేషన్ల వ్యవహారంలో సుప్రీంకోర్టు జోక్యం చేసుకుని.. సంచలన తీర్పు ఇచ్చింది. ఫలితంగా ఇప్పుడు బంగ్లాదేశ్ కొంత వరకు శాంతించినా.. ఈ పరిణామాలు.. భారత్‌కు కూడా పాఠం కానున్నాయి.భారత్‌లోనూ పలు రాష్ట్రాలు రాజకీయ ప్రాధాన్యతల నేపథ్యంలో విచ్చలవిడిగా రిజర్వేషన్లను ప్రకటిస్తున్నాయి. ఫలితంగా ఉద్యోగార్థుల విషయంలో ఇది.. పెను వివాదంగా మారుతోంది. బిహార్, ఏపీ, యూపీ సహా.. అనేక రాష్ట్రాల్లో రిజర్వేషన్ అంశం వివాదంగానే ఉంది. ఇటీవల ఎన్నికలకు ముందు పశ్చిమ బెంగాల్‌లో ఓ తెగకు రిజర్వేషన్ కల్పించి.. ఇచ్చిన ప్రమోషన్లు, ఉద్యోగాలను కూడా.. సుప్రీంకోర్టు తిప్పికొట్టింది. వీటి ద్వారా మెజారిటీగా ఉన్న వారికి అన్యాయం జరుగుతుందని తేల్చి చెప్పింది. 50 శాతానికి మించి రిజర్వేషన్లను అమలు చేయడానికి వీల్లేదని స్పష్టం చేసింది. సో.. పొరుగున ఉన్న బంగ్లాదేశంలో జరిగిన విధ్వంసం.. తర్వాత సుప్రీంకోర్టు తీర్పు వంటివి గమనిస్తే.. భారత్‌కు కూడా ఇవి గుణపాఠాలే కావాలి!!

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలు నమోదైన 14 ఫిర్యాదులు



**విజయవాడ పశ్చిమ జులై 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో సోమవారం 14 ఫిర్యాదులు నమోదయాయని విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ ఏ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ ఎ మహేష్ మాట్లాడుతూ ప్రజల నుండి ఫిర్యా దులు స్వీకరించిన తర్వాత సంబంధిత శాఖాధిపతులు ఆ సమస్యకు ఖచ్చితమైన పరిష్కారాలు ఇచ్చేట ట్టుగా చూడాలని, వచ్చిన ఫిర్యాదు పునరా వృతం కాకుండా చూసు కోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అలాగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అత్యధికంగా పట్టణ ప్రణాళిక సంబంధించినవి ఉన్నాయని తెలిపారు. టౌన్ ప్లానింగ్ 9, ఇంజనీరింగ్ 3, ప్రజా ఆరోగ్య శాఖ మరియు పి వో యు సి డి సంబంధించినవి ఒకటి ఫిర్యాదులు అందాయని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ఇంచార్జి కమిషనర్ డాక్టర్ ఏ మహేష్ తో పాటుగా అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్స్ కేవీ సత్యవతి, చీఫ్ ఇంజనీర్ ఎం ప్రభాకర్ రావు, చీఫ్ సిటీ ప్లానెట్ జి వి జి ఎస్ వి ప్రసాద్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి రత్నావళి, డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ జి సృజన, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి సోమశేఖర్ రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, అకౌంట్స్ ఆఫీసర్ బి.సత్యనారాయణమూర్తి, జాయింట్ డైరెక్టర్ అమృత్ లతా పాల్గొన్నారు.

## పోర్ వీలర్స్ టెక్నీషియన్ కోర్సు కి దరఖాస్తులు చేసుకోండి

**విజయవాడ పశ్చిమ జులై 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీ ఆవరణలో ఉన్నటువంటి స్కిల్ హబ్ లో ఫోర్ వీలర్ సర్వీస్ టెక్నీషియన్ కోర్స్ నాల్గవ బ్యాచ్, డిజిటల్ మార్కెటింగ్ మూడవ బ్యాచ్ ను ప్రారంభించడం జరుగుతుందని, జూలై నెలలో ప్రారంభించే కోర్స్ కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ నిరుద్యోగ యువత, విద్యార్థులకు ఇప్పటికే వివిధ రకాల ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ కోర్సుల ద్వారా ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో ఉన్నటువంటి వనరులు మరియు బహుళ జాతి కంపెనీ లో ఉన్నటువంటి ఉద్యోగ అవకాశాలను దృష్టిలో పెట్టుకొని యువతకి డిమాండ్ ఉన్నటువంటి కోర్సులో మూడు నెలల పాటు నైపుణ్య శిక్షణ కల్పించి వారిని స్థానికంగా, ఇతర రాష్ట్రాలలోని కంపెనీలలో ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని ఆసక్తి ఉన్నటువంటి యువత వారి విద్యార్హతను బట్టి రిజిస్టర్ చేసుకోవాల్సిందిగా కోరారు. దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 29వ తేదీ ఆఖరితేది అని అన్నారు.**అర్హతలు** ఫోర్ వీలర్ సర్వీస్ టెక్నీషియన్ కోర్సు కు (8నుండి10వ తరగతి, ఐటిఐ, ఇంటర్మీడియట్ డిప్లమో అండ్ డిగ్రీ), డిజిటల్ మార్కెటింగ్ కోర్స్ కు ఇంటర్మీడియట్ నుండి డిగ్రీ వరకు అర్హత గా ఉందన్నారు. ఇతర వివరాలకు 99857 59304, 80087 42842, 93477 79032 ఫోన్ నంబర్స్ ద్వారా తెలుసుకోవచ్చునని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనను కోరారు.

## దుర్గా కో ఆపరేటివ్ బ్యాంకు వెంటనే డిపాజిటర్లకు డబ్బులు చెల్లించండి

■ ఎన్నాళ్లీ ఎదురు చూపు ఇక జాప్యం చేస్తే సహించేది లేదు ■ బ్యాంక్ అప్పులు ఇచ్చినవారి ఆస్తులు వేలం వేయండి ■ దుర్గా కో-ఆపరేటివ్ బ్యాంక్ నిర్వాకం వల్ల వేలాది మందికి ఇబ్బందులు ■ డిపాజిటర్ల సమస్యలపై ఎంపీ, ఎమ్మెల్యేలు జోక్యం చేసుకోవాలి ■ సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు డిమాండ్





**విజయవాడ ,పశ్చిమ జులై 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 37 వ డివిజనులో ఉన్న దుర్గా కో ఆపరేటివ్ బ్యాంక్ నుంచి అప్పులు తీసుకుని తిరిగి చెల్లించనివారి ఆస్తులను వేలం వేయండి.. డిపాజిట్‌దారుల సొమ్ము వడ్డీతో సహా చెల్లించండి.. ఇక జాప్యం చేస్తే సహించేది లేదు...' అని ది దుర్గా కో%-%ఆపరేటివ్ బ్యాంక్ ప్రతినిధులను సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు హెచ్చరించారు. సోమవారం స్థానిక లెనిన్ భవన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందేళ్ల చరిత్ర కలిగిన ది దుర్గా కో%-%ఆపరేటివ్ బ్యాంక్‌పై నమ్మకంతో రిక్షా కార్మికుడి నుంచి రిటైర్డ్ ఉద్యగుల వరకు అన్ని వర్గాల ప్రజలు దాదాపు 10వేల మంది రూ.40కోట్ల మేర డిపాజిట్లు చేశారని చెప్పారు. ఇందులో రూ.5వేల నుంచి రూ.10లక్షలకు పైగా డిపాజిట్ చేసినవారు ఉన్నారని తెలిపారు. పిల్లల చదువు కోసం, పెళ్లిళ్ల కోసం, వైద్య ఖర్చుల కోసం, వృద్ధాప్యంలో ఆసరాగా ఉంటాయని డిపాజిట్ చేసుకున్న డబ్బులను రెండేళ్లుగా బ్యాంక్ వారు చెల్లించకపోవడం దుర్మార్గమన్నారు. కష్టపడి పైసా పైసా దాచుకున్న డబ్బులు చేతికందక కష్టమర్లు నానా ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కనీసం ఆస్పత్రుల బిల్లులకు కూడా డబ్బులు లేక అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. బ్యాంక్ పాలకవర్గం ఇష్టానుసారంగా వ్యవహరించి సుమారు 1,500 మందికి రూ.250 కోట్ల వరకు హౌసింగ్, ఇతర లోన్లు ఇచ్చిందని తెలిపారు. ఆ లోన్లను రికవరీ చేయడంలో ఘోరంగా విఫలమవడంతో రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏకంగా దుర్గా కో%-%ఆపరేటివ్ బ్యాంక్ కార్యకలాపాలపై ఆంక్షలు విధించిందని వివరించారు. రుణాలు తీసుకుని చెల్లించకుండా డిఫాల్టర్లు మారిన వారి ఆస్తులను వేలం వేయాలని 2002లోనే సుప్రింకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చిందని, అయినా దుర్గా కో%-%ఆపరేటివ్ బ్యాంక్ ప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. డిఫాల్టర్లకు ఎందుకు సరైన పద్ధతిలో నోటీసులు ఇవ్వడం లేదని, వారి ఆస్తులను వేలం ఎందుకు వేయడం లేదని ప్రశ్నించారు. తక్షణమే డిఫాల్టర్ల ఆస్తులను వేలం వేసి ఆ డబ్బులను డిపాజిటర్లకు వడ్డీతో సహా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇక బ్యాంక్ నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కమ్యూనిస్టు పార్టీ చూస్తూ ఊరుకోదని, డిపాజిట్‌దారులతో కలిసి పెద్ద ఎత్తున ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధమవుతుందని ప్రకటించారు. దుర్గా కో-ఆపరేటివ్ బ్యాంక్ వ్యవహారంపై విజయవాడ ఎంపీ, నగర ఎమ్మెల్యేలు జోక్యం చేసుకుని అవకాశం ఉన్న మేరకు ఆర్‌బీఐ అధికారులతో చర్చలు జరిపి తక్షణమే డిపాజిట్‌దారులకు డబ్బులు చెల్లించేలా చూడాలని కోరారు. ది దుర్గా కో%-%ఆపరేటివ్ బ్యాంక్ ఖాతాదారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యాన వన్‌టౌన్ రమణయ్య కూల్ డ్రింగ్స్ షాపు సెంటర్‌లో ఉన్న ఆ బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ వద్ద బాధితులు ధర్నా చేశారు. సీపీఐ నగర నాయకులతో కలిసి జి.కోటేశ్వరరావు ధర్నా చేస్తున్న వారి వద్దకు వెళ్లి వారికి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు, నక్కా వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రిపై శ్రీ కనకదుర్గమ్మ ఎన్ ఎఫ్ సి డోనర్ కార్డులు ప్రారంభం





**విజయవాడ పశ్చిమ జులై 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై సోమవారం కె వి బి సౌజన్యంలో డోనర్ ఎన్ ఎఫ్ సి కార్డులను ఆలయ కార్యనిర్వాహణాధికారి కే ఎస్ రామారావు, బ్యాంకు ఎమ్ డి ప్రారంభించారు.దేవస్థానం లో దాతలకు మెరుగైన సేవలు అందుంచుటకు గాను కే వి బి బ్యాంకు వారి సౌజన్యంతో, అమరావతి సాఫ్ట్వేర్ ఇన్నోవేషన్స్ సంస్థ వారు తయారు చేసిన సాఫ్ట్వేర్ ను మరియు ఎన్ ఎఫ్ సి డోనార్ కార్డులను ఆలయ డోనార్ సెల్ నందు సోమవారం ఆలయ కార్యనిర్వాహనాధికారి కె.ఎస్ రామరావు , కె వి బి బ్యాంకు ఎం.డి లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా డోనార్ సెల్ లో ఉన్న అమ్మవారి చిత్రపటం వద్ద ఆలయ వైదిక సిబ్బందిచే పూజలు నిర్వహించిన అనంతరం వీరు ఎన్ ఎఫ్ సి చిప్ కలిగిన డోనార్ కార్డును ప్రింట్ చేసి, మొదటి కార్డును మెరుగు గోపాల్ కి ఆలయ ఈఈ ద్వారా అందజేశారు. అలాగే దేవస్థానం నకు కూరగాయలు సప్లై చేసిన దాతకు కార్డు అందజేశారు. ఈ కార్డుద్వారా దాత సమాచారం, ప్రివిలైజేషన్స్, నిక్షిప్తమై ఉంటుంది. మరియు ఆలయ సమాచారం, దర్శనం, సేవలు మరియు ఇతర సర్వీసుల పొందుటకు సులభతరముగా మరియు మరింత సెక్యూర్డ్ గా ఉంటుంది.అనంతరం వీరికి ఆలయ ఈవో గారు అమ్మవారి దర్శనం, వేదాశీర్వాచనం చేయించి, ప్రసాదములు, శేషవస్త్రం చిత్రపటం అందజేశారు.ఈ కార్యక్రమంలో కే వి బి బ్యాంకు అధికారులు, అమరావతి సాఫ్ట్వేర్ కంపెని సీఈఓ సి హెచ్ అనిల్ మరియు సిబ్బంది, ఆలయ ఈఈ కెవిఎస్ కోటేశ్వర రావు , ఆలయ ఏ ఈ ఓ లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలపై లైంగిక వేధింపులు నివారించాలి-జిల్లా కలెక్టర్!!!



**మచిలీపట్నం జులై 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జిల్లాలోని అన్ని పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపులు నివారించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మచిలీపట్నం సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో జిల్లా మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ రూపొందించిన పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపులు చట్టం 2013 గోడపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలపై లైంగిక వేధింపులు నివారించేందుకు ప్రభుత్వం 2013లో చట్టం తీసుకొచ్చిందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థలు, నర్సింగ్ హోమ్లు, పరిశ్రమలు, క్రీడా సంస్థలు హాస్పిటల్ లు,సహకార సంస్థలు, విద్యాసంస్థలు, కార్పొరేషన్లు, స్వయం ఉపాధి ప్రదేశాలు, బ్యాంకులు తదితర అన్ని పనిచేసే ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులు నిరోధించే ఉద్దేశంతో అంతర్గత కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా స్థాయిలో స్థానిక కమిటీని కూడా ఇప్పటికే ఏర్పాటు చేశామన్నారు. కమిటీల పనితీరును పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయిలో 29 మంది నోడల్ అధికారులను నియమించామన్నారు. మహిళల పట్ల లైంగిక వేధింపులుగాని, భౌతిక రూపంలో గానీ సంభాషణ రూపంలో గానీ ఇతరత్రా వేధించినట్లయితే అటువంటి వారిపై కఠిన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, ఆర్డీవో ఎం వాణి, ఐ సి డి ఎస్ పి డి సువర్ణ, డి.ఎస్.ఓ. పార్వతి, డి ఎం హెచ్ ఓ డాక్టర్ గీత బాయి, కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, డ్వామా పీడీ జివి సూర్యనారాయణ, డిపిఓ నాగేశ్వర్ నాయక్, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, ఆర్ అండ్ బి, ఆర్ డబ్ల్యు ఎస్ శ్రీనివాసరావు, శివప్రసాద్, సర్వే భూ రికార్డుల ఏడి మనిషా త్రిపాఠి, ఏపీఎంఐపి పిడి విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థికి సాయం అందించిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్



**కళ్యాణదుర్గం జులై 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కళ్యాణదుర్గం మండలం కామక్కపల్లి గ్రామానికి చెందిన తిరుపతయ్య, నీలావతి దంపతుల 3వ సంతానం తిప్పేరుద్ర అను విద్యార్థి అనంతపురంలో డిగ్రీ 2వ సంవత్సరం చదువుతున్నాడు. కాలేజ్ ఫీజు రూ. 10వేలు కట్టలేక 2వ సంవత్సరం ప్రారంభం నుండి కళాశాలకు వెళ్లకుండా రోజు వారి కూలి పనికి విద్యార్థి లారీలకు వెళ్తున్నాడు. విద్యార్థికి సోమవారం ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దేనాయక్ కు రూ. 10వేలు ఆర్థిక సాయం అందజేశారు.

## సైడ్ డ్రైన్లలో వాటర్ పైప్లైన్లు లేకుండా చూసుకోండి

ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ ఎ మహేష్ అధికారులకు ఆదేశాలు



**విజయవాడ పశ్చిమ జులై 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగర పాలక సంస్థ ఇన్చార్జి కమిషనర్ డాక్టర్ ఎ మహేష్ తన పర్యటనలో భాగంగా సోమవారం ఉదయం కెటి రోడ్డు, మిల్క్ ప్రాజెక్ట్, లంబాడి పేట, సితార జంక్షన్ నుండి గొల్లపూడి రోడ్డు వరకు పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సైడ్ డ్రైన్ లలో మంచినీటి పైపులను పరిశీలించారు. ఇంజనీరింగ్ సిబ్బంది విస్తృతంగా సైడ్ డ్రైనలలో మంచినీటి పైప్లైన్లు లేకుండా చర్యలు తీసుకుంటున్నప్పటికీ, ఇంకాను చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, జులై 30 కల్లా ఎట్టి పరిస్థితుల్లో సైడ్ డ్రైనలలో మంచినీటి పైప్లైన్లు ఉండకూడదని, వాటర్ పైప్లైన్లు ఎక్కడ లీకైన, వెంటనే మరమ్మతులు చేయాలని ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ తాగు నీటి సర్ఫరాలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అంతేకాకుండా మేజర్, మీడియం మైన డ్రైనలలో కూడా పూడికలను ఎప్పటికప్పుడు తీస్తూ, నెలాఖరికల్ల డ్రైనలలో పూడికలు మొత్తం క్లియర్ చేసేయాలని అధికారులు ఆదేశాలు ఇచ్చారు.

## గిద్దలూరు మండల అభివృద్ధికి కృషి చేస్తా - ఎమ్మెల్యే అశోక్ రెడ్డి



**గిద్దలూరు, జులై 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మండల అభివృద్ధి కార్యాలయంలో ఆదివారం సర్వసభ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా గిద్దలూరు మండలంలోని ప్రజా సమస్యల పై సంబంధిత శాఖల అధికారులతో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి చర్చించారు. గిద్దలూరు మండలంలో గతంలో ఎంతో అభివృద్ధి చేశానని, సీఎం నారా చంద్రబాబు నాయుడు సహాయ సహకారాలతో గిద్దలూరు మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. మండలంలో సమస్యల పరిష్కారానికై అధికారులు తమ వంతుగా సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అధికారులను కోరారు. అలానే మండలంలో నీటి సమస్య తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మండల స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## కంపు కొడుతున్న వీధి

సాక్షాత్తుగా నగర పంచాయతీ కార్యాలయం పక్కనే...



**గిద్దలూరు, జులై 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలో గల పెద్ద కూరగాయల మార్కెట్ స్థానిక అంబేద్కర్ వద్ద నుంచి షాదీ ఖానా వరకు చెత్తాచెదారంతో మలమూత్ర విసర్జన చేయడంతో వీధి మొత్తం అపరిశుభ్రంగా మారింది.ప్రస్తుతం వర్షాకాలం సీజన్ వ్యాధులు కూడా ఎక్కువ ప్రబలే అవకాశాలు ఉన్నాయి. ఈ ప్రాంత ప్రజలు వివిధ రకాల జ్వరాలతో బాధపడుతున్నారు ఇప్పటికైనా సంబంధించిన అధికారులు వెంటనే స్పందించి ఈ ప్రాంతాన్ని శుభ్రం చేసి శానిటేషన్ చేయవలసిందిగా ప్రజలూ కోరుచున్నారు.

## స్టూడెంట్ కిట్లు పంపిణీ చేసిన యంఎన్ఆర్



**రెడ్డిగూడెం జులై 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రెడ్డిగూడెం మండలం మద్దుల పర్వ గ్రామం ఆదర్శ పాఠశాలలో స్టూడెంట్ కిట్లను మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పంపిణీ చేశారు.కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... కిట్ల పంపిణీ విద్యా సంవత్సరం ఆరంభంలోనే చేయడానికి కృషి చేసిన శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ అభినందనీయులనిపాఠశాలలో విద్యా ప్రమాణాలను మెరుగుపరుస్తున్న ప్రధానోపాధ్యాయులు , టీచర్స్, నాన్ టీచింగ్ సిబ్బందిని టిడిపి లీడర్స్ అభినందించారు.ఈ విద్యా సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు మంచి రిజల్ట్ తీసుకురావాలని, బాగా చదువుకోవాలని ఉన్నత వ్యక్తులుగా , ప్రయోజకులుగా స్కూల్ కి గ్రామానికి మండలానికి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమం లో రెడ్డిగూడెం మండల తె దే పా నాయకులు పాలంకి మురళి మోహన రెడ్డి, రామినేని వీరాస్వామి నాయుడు, పైడమర్ల కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ మరో వినూత్న ఆలోచన

**అనంతపురం జులై 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ మరో వినూత్న ఆలోచన చేశారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే పాలిచ్చే తల్లులకు, మహిళలకు, కలెక్టరేట్ లో పనిచేసే మహిళా ఉద్యోగులకు ఉపయోగపడేలా అనంతపురం కలెక్టరేట్ లో ప్రత్యేకంగా ఒక గదిని ఏర్పాటు చేశారు. ఆ గదికి అనంత మమతా నిలయం అనే పేరు పెట్టారు. అందులో చిన్నారులు ఆడుకునేలా రకరకాల బొమ్మలను, ఆహ్లాదకరంగా ఉండేలా గోడలపై చిత్రాలను చిత్రీకరించారు.

# వర్షానికి కూలిన ఇల్లు

తప్పిన ప్రమాదం

సహాయపడిన టిడిపి నేతలు





**రెడ్డిగూడెం జులై 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు స్థానిక బీసీ కాలనీ లో నివాసముంటున్న చంద్రగిరి మారేసు ఇల్లు కూలింది. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. విషయం తెలుసుకున్న రెడ్డిగూడెం టిడిపి నేతలు కూలిన ఇంటిని సందర్శించారు. వారికి ధైర్యం చెప్పారు వారికి సహాయపడ్డారుబి. సహాయపడిన టిడిపి నేతలకు చంద్రగిరి మారేసు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పలువురు టీడీపి నాయకులు పాల్గొన్నారు

# నిమ్రా ఫార్మసీ కళాశాలలో పోటీ పరీక్షల పై అవగాహన సదస్సు



**ఇబ్రహీంపట్నం జూలై 22(వార్తా ప్రభ ప్రతినిధి):–** స్థానిక నిమ్రా ఫార్మసీ కళాశాలలో సోమవారం నాడు పోటీ పరీక్షలలో ఎలా విజయం సాధించాలి అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు వ్యాఖ్యాతగా ప్రముఖ ఎస్ ఎస్ కన్సల్టెన్సీ మరియు ఓవర్సీస్ ఎడ్యుకేషన్ ప్రతినిధి ఏవీఎస్ శేఖర్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన ప్రణాళిక ప్రకారం చదువుతూ, తక్కువ సమయంలో ఎక్కువ ఫలితాలు వచ్చేలాగా, షార్ట్ కట్ మెథడ్స్ ను అవలంబిస్తూ అభ్యాసం చేయడం ద్వారా పోటీ పరీక్షలలో సునాయాసంగా విజయం సాధించవచ్చు అని తెలిపారు. నేటి పోటీ యుగంలో జీవితంలో నిలదొక్కుకోవాలంటే పోటీ పరీక్షలు తప్పక విజయం సాధించాలని, అందుకు ప్రతి విద్యార్థి సన్నద్ధం అవ్వాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జనార్ధన్, ప్రొఫెసర్ రవికుమార్, విద్యులతా, కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# లక్ష్మీనరసింహా స్వామి వారి దేవస్థానము నందు పవిత్రోత్సవములు

**జగ్గయ్యపేట జులై 22 (వార్తప్రభ)**మండలం లోని వేదాద్రి గ్రామములో



పావన కృష్ణానది తీరమున ప్రసిద్ధ పుణ్య క్షేత్రము స్వయంభూ శ్రీ పంచనారసింహ క్షేత్రమై వేంచేసియున్న శ్రీ యోగానంద లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానము నందు దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వి.యల్. ఇందిరా దత్తు అధ్వర్యములో స్వస్తిశ్రీ చాంద్రమానేన క్రోధినామ సంవత్సర ఆషాడ శుద్ధ త్రయోదశి శుక్రవారము నుండి జరుగు పవిత్రోత్సవములలో భాగంగా ఆషాడ బహుళ పాడ్యమి జులై 22 సోమవారం ఉదయం గం.7.00 ల నుండి విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, పూర్ణాహుతి కార్యక్రమముల, శ్రీవారికి పవిత్ర అవరోహణ కార్యక్రమములు అనంతరం శ్రీ స్వామి వారి కళ్యాణము ఆగమ ప్రవర కీ.శే. అగ్నిహోత్రం శ్రీనివాసచార్యులు, ప్రొఫెసర్ శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం, తిరుపతి వారి శిష్యబృందం వారిచే, దేవస్థాన వంశపారంపర్య అర్చకులు శ్రీ వేదాంతం వంశీకుల పర్యవేక్షణలో ఘనంగా జరుపబడినవి. ఈ కార్యక్రమములలో దేవస్థాన వంశపారంపర్య ప్రతినిధి, కె.సి.పి నుండి శ్రీ రామ్ ప్రసాద్ మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ స్వామివారి కళ్యాణము వీక్షించినారు. మరియు డాక్టర్ వి.యల్.ఇందిరాదత్తు, వంశపారంపర్య ధర్మకర్త సౌజన్యముతో పవిత్రోత్సవ కార్యక్రమములకు పూజ సామాగ్రి, ప్రసాదములు, ఋత్విక్కులకు భోజన సామాగ్రి, పూలు, పూల దండలు, మండపం అలంకరణ, వస్త్రములు సమర్పించినారని దేవస్థాన కార్యనిర్వహణాధికారిణి శిరపరపు హేమలతదేవి తెలియజేసారు.



శాకాంబరీ ఉత్సవాల్లో భాగంగా విజయవాడ కస్తూరి భాయి పేటలో వేంచేసియున్న యాదవుల ముత్యాలమ్మ దేవస్థానంలో జరిగిన విశేష పూజల్లో పాల్గొన్న కమిటీ గౌరవ అధ్యక్షులు పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్,అధ్యక్షులు రాచమళ్ళ పర్వతాలు యాదవ్ మరియు కమిటీ సభ్యులు **–వార్తా ప్రభ విజయవాడ**

# ప్రజలకు వారి సమస్యకు పరిష్కారం దొరుకుతుందనే నమ్మకం కలిగించాలి-జిల్లా ఎస్పీ

ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటా... ఏ సమస్య అయినా ధైర్యంగా ఫిర్యాదు చేయవచ్చు

**మచిలీపట్నం జులై 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం సోమవారం సమస్యలతో వచ్చిన బాధితుల నుండి ఫిర్యాదులు స్వీకరించే క్రమంలో మనం చిరునవ్వుతో ఆ ఫిర్యాదును స్వీకరించి, మనస్ఫూర్తిగా వారి సమస్యను గూర్చి మాట్లాడితే అక్కడే వారి సమస్యలు సగం పరిష్కారం అయినట్లుగా ప్రజలు భావిస్తారని, ప్రతి ఫిర్యాదుదారునితో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, వారి సమస్యను విని సానుకూలంగా స్పందించి న్యాయం చేస్తామనే నమ్మకాన్ని వారిలో కలిగించాలని, జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" మీకోసం కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఆర్.గంగాధర రావు అన్నారు. తమ సమస్యలపై ఫిర్యాదు చేయడానికి వచ్చిన ఫిర్యాదుదారులతో ఎస్పీ ముఖాముఖి మాట్లాడి వారి సమస్యను గుర్చి తెలుసుకొని మీ సమస్యకు చట్ట పరిధిలో విచారణ జరిపి పరిష్కారం అందిస్తామని హామీ ఇచ్చారు అలాగే ఎస్పీ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ జి వెంకటేశ్వరరావు, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి నాగరాజు ఫిర్యాదుల స్వీకరించారు. మీకోసం కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి 35 ఫిర్యాదులు అందాయని తెలిపారు. నవ మాసాలు మోసి, కనిపెంచి, చిట్టచివరి వయసులో తోడుగా ఉంటారనుకున్న కన్న కొడుకులు ఆస్తి కోసం ఇంటి నుండి గెంటివేసి, తినడానికి తిండి సైతం పెట్టకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఆస్తి పంపకాలు చేయకుంటే ప్రాణాలు తీయటానికి సైతం వెనకాడమని బెదిరిస్తున్నారని న్యాయం చేయమని పామర్రు నుండి ఒక వృద్ధుని ఫిర్యాదు. అడిగిన కట్న కానుకలు అన్ని ఇచ్చి, వేదమంత్రాల సాక్షిగా వివాహం చేసుకున్న భర్త అదనపు కట్నం కోసం వేధింపులకు గురి చేస్తున్నాడని, న్యాయం చేయమని పెనమలూరు నుండి ఒక వివాహిత ఫిర్యాదు. వ్యవసాయమే ఆధారంగా పంట పండిస్తూ జీవిస్తున్న క్రమంలో తన సొంత తోడబుట్టినవాడు



సరిహద్దు దారుడుగా ఉండి తన పొలం లోనికి నీరు రాకుండా చేయడమే కాక అడిగినందుకు మారణాయుధాలతో దాడికి పాల్పడుతున్నాడని రక్షణ కల్పించి న్యాయం చేయమని గుడ్లవల్లేరు నుండి ఓ వ్యక్తి ఫిర్యాదు.

# నేటి నుంచి కొండపల్లిలో ఆధార్ అప్ డేషన్ ప్రత్యేక క్యాంపు

■ మున్సిపల్ కమిషనర్ వై.శంకర్ నాయక్



**ఇబ్రహీంపట్నం, జూలై 22 (వార్తా ప్రభ ప్రతినిధి):–** కొండపల్లి పట్టణ పరిధిలో ఈ నెల 23 నుంచి 27 వరకు ఆధార్ అప్ డేషన్ ప్రత్యేక క్యాంపు ప్రారంభించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ వై.శంకర్ నాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐదేళ్ల లోపు పిల్లలు ఈ ఆధార్ క్యాంపులో బయోమెట్రిక్ ను అప్ డేట్ చేయాలన్నారు. 23న కొండపల్లి సచివాలయం – 1, 3, 4 పరిధిలోని జడ్పీ బాలుర హై స్కూల్ లో, 24న సచివాలయం – 2, 5 పరిధిలోని జడ్పీ బాలికల హై స్కూల్ లో, 25న ఇబ్రహీంపట్నం సచివాలయం – 1, 5 పరిధిలోని ఇబ్రహీంపట్నం జడ్పీ హైస్కూల్ లో, 26న సచివాలయం – 2, 3 పరిధిలోని ఫెర్రీ రోడ్డు ఎంపీ యూపీ స్కూల్ లో, 27న సచివాలయం – 4 పరిధిలో పశ్చిమ ఇబ్రహీంపట్నం సచివాలయం – 4లో ఈ ఆధార్ ప్రత్యేక క్యాంపులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# స్వచ్ఛ గుంటుపల్లి సాధనే లక్ష్యంగా పని చేయాలి

■ సర్పంచ్ భూక్యా కవిత



**ఇబ్రహీంపట్నం, జూలై 22 (వార్తా ప్రభ ప్రతినిధి):–** స్వచ్ఛ గుంటుపల్లి సాధనే లక్ష్యంగా అందరూ కలిసి పని చేయాలని సర్పంచ్ భూక్యా కవిత కోరారు. స్వచ్ఛ గుంటుపల్లి సాధనలో భాగంగా తడి, పొడి చెత్త సేకరణకు ప్రత్యేక మోటార్ తో కూడిన సైకిల్ రిక్షాను సోమవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డుల్లో చెత్త సేకరణకు వచ్చే పారిశుధ్య కార్మికులకు గ్రామస్థులు సహకరించాలని సూచించారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జి.మునేశ్వరరావు, ఎఫ్ టీసీ రామసీత, క్లాప్ మిత్రలు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్వారీ కార్మికులకు భద్రత చర్యలు తీసుకోవాలి

■ ఎమ్మార్వో కీ సిఐటియు బృందం వినతి పత్రం



**ఇబ్రహీంపట్నం జూలై 22(వార్తా ప్రభ ప్రతినిధి):–** ఇబ్రహీంపట్నం మండల పరిధిలో వందలాది క్వారీలు అనుమతులతోనూ, అనుమతులు లేకుండా ను నడుస్తున్నాయి. వీటిలో కార్మికులకు భద్రత కరువై ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. క్వారీల నిర్వహణపై యాజమాన్యాలు నిర్లక్ష్యంగా ఉండటం వల్ల ఈ ప్రమాదాలు జరుగుతున్నాయి. వీటిపై చర్యలు తీసుకోవాలని ఇబ్రహీంపట్నం ఎమ్మార్వో కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు బలైపోతున్నారు. రెవిన్యూ అధికారులు జోక్యం చేసుకొని క్వారీ ల నిర్వహణ పై తనిఖీలు , ప్రమాదాల పై సమగ్ర విచారణ జరిపి కార్మికులకు భద్రత కల్పించాలి. కనీస వేతనాలు అమలు చేయాలని , ఇయస్ఐ , పిఎఫ్ లాంటి చట్టబద్ధత మైన సౌకర్యాలు కల్పించాలని, క్వారీ కార్మికులకు గుర్తింపు కార్డు లు ఇవ్వాలని, లేబర్ అధికారుల ద్వారా నమోదు చేసి కార్మికులందరికీ లేబర్ కార్డ్స్ ఇప్పించాలని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఏ విఠల్ రావు, ఎస్ కె బాషా, కె నారాయణ, పాటల శ్రీను, జూపూడి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘువేంద్ర



**జగ్గయ్యపేట జులై 22 (వార్తప్రభ)** పట్టణం లోని చేగు స్కూల్ ప్రాంగణం లో ప్రముఖ ఆధ్యాత్మిక పండితులు శ్రీమాన్ తట్టా లక్ష్మీనరసింహచార్యులు వారిచే రచింపబడిన శ్రీ నారసింహ కథాశతం పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పవిత్ర మైన గురు పూర్ణిమ రోజున గురువు రాసిన ఈ గ్రంథాన్నిమా చేతుల మీదుగా విడుదల చేయడం మా అదృష్టంగా భావిస్తున్నామని జగ్గయ్యపేట పట్టణాన్ని ఆధ్యాత్మికంగా ముందుకు తీసుకెళ్లిన టిఎల్ఎన్ ఆచార్యులు హిందూ సాంప్రదాయం ఉన్నన్ని రోజులు జగ్గయ్యపేట హిందూ బందువుల హృదయాల్లో ఉంటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తట్టా వేణుగోపాలచార్యులు,డాక్టర్. తట్టా లక్ష్మీనరసింహాచార్యులు సతీమణి వెంకట రాఘవమ్మ, వెంకట శేష రంగ రామానుజం, కీర్తి, వసంతలక్ష్మి, మాధవి లత,శ్రీమాన్ తట్టా శ్రీ రామ నర్సింహాచార్యులు, స్థానిక ప్రముఖ న్యాయవాది శ్రీమాన్ ఆకుల స్వాతి కుమార్, పట్టణ మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీమాన్ మానేపల్లి నాగ బ్రహ్మం, లిటిల్ ఏంజిల్స్ కాన్వెంట్ వైస్ ప్రిన్సిపల్ శ్రీమాన్ తిరువేంగళాచార్యులు, చేగు విద్యాలయం హెడ్మాస్టర్ శ్రీమాన్ కె. రామానుజాచార్యులు, గ్రంథకర్తలు శ్రీమాన్ గుదిమెళ్ళ వేదాద్రి లక్ష్మీనరసింహాచార్యులు, వాణి మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



# కాలువలో పూడికతీత పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్పర్సన్

**రాయదుర్గం జులై 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాయదుర్గం పట్టణంలోని కేబీ ప్యాలెస్, మటన్ మార్కెట్ వద్ద సోమవారం సాయంత్రం కాలువలో కూడికతీత పనులను మున్సిపల్ కార్మికులు చేపట్టారు. దీంతో మున్సిపల్ చైర్ పర్సన్ పోరాళ్ల శిల్పా జరుగుతున్న పనులను పరిశీలించారు. వర్షాలు మొదలవుతున్న నేపథ్యంలో త్వరితగతిన పూడిక తీత పనులు పూర్తి అయ్యేలా చూడాలని ఆదేశించారు.

# గంజాయి పట్టివేత 3 అరెస్టు



**ఇబ్రహీంపట్నం జూలై 22(వార్తా ప్రభ ప్రతినిధి):–** కొండపల్లి శాంతి నగర్ లో గంజాయి స్వాధీనం చేసుకుని ముగ్గురు యువకులను అరెస్టు చేశారు పోలీసులు. వారి వద్ద నుండి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఇబ్రహీంపట్నం సిఐ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం కొండపల్లి శాంతినగర్ లో గంజాయి సేవిస్తున్నారని సమాచారం రావడంతో ఎమ్మార్వో రాజు మరియు ఎస్సై పాపారావుతో కలిసి సంఘటన స్థానికు వెళ్లారు. అక్కడ అనుమాదాస్పదంగా నా ముగ్గురు యువకులు పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా వారికి పట్టుకొని వారి వద్ద నుండి గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ముఖేష్, పర్బిన్ బిల్లుంగ్, సుభాష్ లక్రా లు ఒడిస్సా చెందిన వారిగా గుర్తించారు. స్థానిక ఐడియాలు పనులు చేసుకుంటూ శాంతినగర్లో నివాసం ఉంటున్నట్లు తెలిపారు. వీరికి గంజాయి తాగే అలవాటు ఉ ఒడడంతో అలోక్బాగ్ అనే వ్యక్తి వద్ద సుమారు 2300 గ్రాములు గంజా కొనుగోలు చేశారు. తాము సేవించిగా మిగిలిన దానిని అమ్మేందుకు ప్రయత్నించగా పోలీసులు పట్టుకున్నారు. ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మొదలైన శిక్షా సప్తాహ్ వారోత్సవాలు



**పెనుగంచిప్రోలు జులై 22 (వార్తప్రభ)**నూతన విద్యా విధానం లక్ష్యాలను, మరింత విస్తృతం చేసేందుకు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ప్రభుత్వ పాఠశాలల పురోభివృద్ధి కై, జులై 22 నుండి 29 వరకు శిక్షా–సప్తాహ్ పేరుతో, వారం రోజుల పాటు , నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమాలలో భాగంగా, మొదటి రోజు పెనుగంచిప్రోలు మండలంలోని, వెంగనాయకునిపాలెం, యం.పి.పి.పాఠశాలలో, స్థానిక వనరులతో, విద్యార్థులు మరియు పాఠశాల గణిత ఉపాధ్యాయురాలు జంగాల రామకుమారి సంయుక్తంగా తయారుచేసిన బోధన అభ్యసన సామాగ్రిని ప్రదర్శించారు. బోధన అభ్యసన సామాగ్రిని వినూత్నంగా తయారు చేసి , విద్యార్థులకు బోధించే ఉ పాధ్యాయురాలు రామకుమారిని పలువురు గ్రామపెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

# గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమాలను పగడ్బందీగా నిర్వహించాలి

– కలెక్టర్ ఎం. మను చౌదరి

**సిద్దిపేట జులై 22 (వార్తప్రభ):** సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరిమా అగ్రవాల్ తో కలిసి డివిజనల్ పంచాయతీ అధికారులు, ఎంపిఓలతో సమావేశం నిర్వహించి గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాల నిర్వహన పై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ఎక్కువ ప్రబలే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమాలు పగడ్బందీగా నిర్వహించాలని అన్నారు. డయేరియా లాంటి వ్యాధులు ప్రబలకుండా త్రాగునీరు క్లోరినేషన్ చేయించాలని, డెంగ్యూ వ్యాధిని నిరోధించేందుకు దోమలు పెరగకుండా ప్రతి గ్రామంలో వారానికి రెండుసార్లు ఫాగింగ్ చేయించాలని, నిలువ నీటిలో ఆయిల్ బాల్స్ వేయాలని అన్నారు. ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యదర్శులు, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు గ్రామంలోని అన్ని ఇండ్లు పూర్తయ్యాలా డ్రైడే నిర్వహించి నీరు నిలవఉంచకుండా చూడాలని అన్నారు. ట్రాన్సర్ అయిన పంచాయతీ కార్యదర్శులు అన్ని గ్రామాల్లో విధుల్లో చేరినందున వారితోని సానిటేషన్ కార్యక్రమాల పర్యవేక్షణ పకడ్బందీగా చేయించాలని అన్నారు.

# పెద్దమ్మ పలుకులు



క్రమశిక్షణ లోపిస్తే
జీవితంలో తిప్పలు
ఆదిలో త్రుంచకపోతే
తప్పులగును పలు కుప్పలు
సరిదిద్దుకొనక పోతే
బ్రతుకులో పాడు బుద్ధులు
అగునోయి తగలబెట్టే
కణకణలాడే నిప్పులు
గౌరవానికర్హులోయిజి
ఇంటిలోని కురు వృద్ధులు
నిర్లక్ష్యము వహిస్తే
దూరమగును దీవెనలు
మన జన్మకు కారకులు
నిజంగా త్యాగమూర్తులు
వారి రుణం తీర్చుకున్న
జీవితాన బహు ధన్యులు

**–గద్వాల సోమన్న**
9966414580

# ఠాగూర్ పాఠశాలలో మొక్కలు నాటిన ఉపాధ్యాయులు



**అనుమసముద్రంపేట జులై 22 (వార్తాప్రభ)** మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని ఠాగూర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో అమ్మ పేరుతో మొక్కలు నాటడం అనే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్ వెంకట రమణారెడ్డి ప్రధానోపాధ్యాయులు కె. దొరస్వామి రెడ్డిల ఆధ్వర్యంలో అమ్మ పేరుతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ఇంటి ఆవరణలో చెట్లను పెంచాలని కోరారు. చెట్లను కాపాడుకుంటే అవి మనల్ని కాపాడుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పక్షాన ప్రపంచ తెలుగు మహాసభలు, ప్రతి యేటా అమరావతి సాంస్కృతిక మహోత్సవాలు జరపాలి

### సాంస్కృతిక శాఖామాత్యులు కందుల దుర్గేష్ కు నవ్యాంధ్ర రచయితల సంఘం విన్నపం



**విజయవాడ పశ్చిమ జులై 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ పర్యాటక, సాంస్కృతిక శాఖామాత్యులు కందుల దుర్గేష్ ను నవ్యాంధ్ర రచయితల సంఘం నాయకులు సెక్రటేరియట్లోని ఆయన ఛాంబర్లో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కవులు, రచయితలు, కళాకారుల సమస్యల గురించి, వారి జీవితాల్లో కోల్పోయిన నాలుగు ఉగాదుల గురించి పది నిమిషాలపాటు మంత్రితో చర్చించారు. ప్రతి ఏటా ప్రభుత్వం అమరావతి మహోత్సవాల పేరిట సాహిత్య, సాంస్కృతిక, కళారంగాలకు సంబంధించిన కార్యక్రమాలు చేయాలని... ప్రపంచ తెలుగు మహాసభలు ఘనంగా నిర్వహించాలని... అధికార భాషా సంఘాల, వివిధ అకాడమీల ఏర్పాటులో రాజకీయ వ్యక్తులకు కాకుండా భాషా, సాహిత్య, సాంస్కృతిక, కళా రంగాలలో నిష్ణాతులైన వారిని, ప్రతిభావంతులైన వారిని అకాడమీల చైర్మన్లుగా, డైరెక్టర్లుగా, మెంబర్లుగా నియమించాలని... ఉగాది పురస్కారం, హంస పురస్కారం పేర భాషావేత్తలకు, కవులకు, రచయితలకు, విమర్శకులకు, జానపద, నాటక, నృత్య, సినీ, సంగీత, కళాకారులను నగదుతో సత్కరించాలని... అర్హులైన కవులు, రచయితలు, భాషావేత్తలు, సాహిత్యకారులు, వివిధ రంగాల కళాకారులకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని.... అధికార భాషా సంఘం ద్వారా ప్రాథమిక స్థాయిలో ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లో తప్పనిసరిగా మాతృభాష విద్యాబోధనను అమలు చేసేలా జీ.వోను తీసుకురావాలని... అన్ని జిల్లాల్లోనూ సాహిత్య, సాంస్కృతిక, కళలను ప్రదర్శించుకోవడానికి కళావేదికలను నిర్మించాలని మంత్రిని కోరారు. ఇంకా పలు అంశాలతో కూడిన వినతిపత్రాన్ని మంత్రికి నవ్యాంధ్ర రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి కలిమిశ్రీ, రాష్ట్ర కో ఆర్డినేటర్ కుర్రా సురేష్ బాబు అందజేశారు. మంత్రి కందుల దుర్గేష్ సానుకూలంగా స్పందిస్తూ, ఈ లేఖను ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రికి అందజేసి చర్చించి, తప్పనిసరిగా నవ్యాంధ్ర రచయితల సంఘంతో పాటు కలిసొచ్చే అన్ని సంఘాల సమన్వయంతో ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు. తెలుగుభాష అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎన్ని కార్యక్రమాలైనా చేసేందుకు సిద్ధంగా వుందని మంత్రి తెలియజేశారు.

# బీసీ డిక్లరేషన్ ను కాలయాపన లేకుండా ప్రకటించాలి

### – ఓబిసి జిల్లా అధ్యక్షులు నాగేశ్వర్ గౌడ్ డిమాండ్



**శేరిలింగంపల్లి, జూలై 22 (వార్తాప్రభ):**బీజేపీ ఓబీసీ మోర్చ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామారెడ్డి ఎన్నికల సభలో ఇచ్చిన బీసీ డిక్లరేషన్ ను కాలయాపన చేయకుండా వెంటనే అమలు చేయాలని కోరుతూ శేరిలింగంపల్లి మండల ఎం.ఆర్.ఓ వెంక రెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేసిన బీజేపీ ఓబీసీ నాయకులు. ఈ సందర్భంగా ఓబీసీ జిల్లా అధ్యక్షులు నాగేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వంలోకి వచ్చిన ఆరు నెలల లోపే కులగణన చేసి బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా బీసీలకు రిజర్వేషన్లు పెంపుదల,స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న బీసీ రిజర్వేషన్లు 23 శాతం నుండి 42 శాతానికి పెంపుదల, ప్రభుత్వ సివిల్ కన్స్ట్రక్షన్స్, మెయింటెనెన్స్ కాంట్రాక్టులలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు,గొల్ల కురుమలకు అధికారంలో వచ్చిన 100 రోజుల్లోనే రెండవ దశ గొర్రెల పంపిణీ కి సంబంధించి రెండు లక్షల రూపాయలు లబ్ధిదారుని ఎకౌంట్లో వేస్తామన్నారు,బీసీ సబ్ ప్లాన్ కు తగిన నిధులు మంజూరు చేసేందుకు మొదటి అసెంబ్లీ సెషన్ లోనే చట్టబద్ధమైన హోదాతో జ్యోతిరావు పూలే బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి ఏడాదికి 20వేల కోట్ల రూపాయల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్లు కేటాయిస్తామన్నారు,ఎంబీసీ కులాలకు ప్రత్యేక సంక్షేమ మంత్రిత్వ శాఖ ఏర్పాటు, అన్ని బీసీ కులాల సమగ్ర అభివృద్ధికి కార్పొరేషన్లు ఏర్పాటు,బీసీ యువతకు చిరు వ్యాపారాలు నిర్వహించుకునేందుకు మరియు ఉన్నత విద్య కోసం వడ్డీ లేకుండా,పూచికత్తు లేకుండా పది లక్షల రుణాలు, బీసీ కుటుంబాల యువతకు ర్యాంకుతో సంబంధం లేకుండా మొత్తం ఫీజు రియంబర్స్మెంట్ ఆరు నెలల్లోగా మాఫీ, ముదిరాజ్,గంగపుత్ర,గౌడ్, మున్నూరు కాపు,పద్మశాలి, విశ్వకర్మ,రజక సామాజిక వర్గాలకు ఇలా ఎన్నో హామీలిచ్చి,నెరవేర్చేందుకు ఎటువంటి చర్యలు అని, కనీసం క్యాబినెట్లో నిర్ణయాలు గాని తీసుకోలేదని మండిపడ్డారు,ప్రభుత్వం వెంటనే స్పందించి వారం రోజుల్లో పై విషయాల పైన చర్యలు ప్రారంభించకపోతే లక్షల మంది బీసీలతో అన్ని కలెక్టరేట్లలో ధర్నాలు నిరసనలు దీక్షలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా ఓబిసి మోర్చ అధ్యక్షులు రాచమళ్ళ నాగేశ్వర్ గౌడ్,జిల్లా ఓబిసి ప్రధానకార్యదర్శి సూర్న శ్రీశైలం కురుమ,జిల్లా ఓబిసి ఉపాధ్యక్షులు మక్తల స్వామి గౌడ్,శేరిలింగంపల్లి ఓబిసి కన్వీనర్ పృధ్వికాంత్ గౌడ్,గీత సేల్ కన్వీనర్ రవిగౌడ్ , కాలివేముల మనోహర్ , డివిజన్ల ఓబిసి అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్,గడ్డం కనకరాజు కురుమ,హఫీజ్ పేట్ అధ్యక్షులు శ్రీధర్ రావ్,మియాపూర్ ప్రధానకార్యదర్శి ఆకుల లక్ష్మణ్,ఓబిసి నాయకులు ఈరు సిద్దు కురుమ,బండారి రాజలింగం కురుమ తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం త్వరగా పూర్తి అయ్యేందుకు కేంద్రం నిధులు విడుదల చేయాలి

- నిర్మాణం పూర్తైతే దేశంలోని ఆరు రాష్ట్రాలకు ప్రయోజనం
- ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కి భవిష్యత్తుకు ప్రాణాధారం
- వైసిపి ప్రభుత్వం నిధుల దుర్వినియోగం పై ప్రశ్నించిన ఎంపి విజయవాడ ఎమ్ పి కేశినేని శివనాథ్ (చిన్ని)



**ఢిల్లీ :** జాతీయ ప్రాజెక్ట్ పోలవరం నిర్మాణం పూర్తైతే భారతదేశంలోని ఆరు రాష్ట్రాలకు ప్రయోజనం చేకూరుతుంది. గత ప్రభుత్వ హయంలో పోలవరం నిర్మాణ పనుల్లో తీవ్ర జాప్యం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మిషన్ మోడ్ కింద పోలవరం ప్రాజెక్టును తిరిగి ట్రాక్ లోకి తీసుకురావడానికి నిర్ణయాత్మకమైన చర్యలు తీసుకుంటున్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం త్వరగా పూర్తి అయ్యేందుకు కేంద్రం భారీగా నిధులు విడుదల చేయాలని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) సోమవారం లోక్ సభలో రూల్ 377 కింద పోలవరం ప్రాజెక్ట్ అంశంపై మాట్లాడారు. అలాగే గత ప్రభుత్వం పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనుల విషయం ఎంత జాప్యం చేసిందో వివరించారు. జగన్ ప్రభుత్వం గత ఐదేళ్లలో పోలవరం ప్రాజెక్ట్ కి సంబంధించి సివిల్ పనులు 3.84% శాతం, భూ సేకరణ పనులు 3.89% శాతం జరిగినట్లు తెలిపారు. 2014- 2019 మధ్య టిడిపి ప్రభుత్వ హయంలో పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి సంబంధించి సివిల్ పనులు 71.93% శాతం, భూసేకరణ, పునరావాసం 18.66% శాతం పూర్తి చేసినట్లు తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గాడి తప్పిన పోలవరం నిర్మాణ పనులు గాడిలో పెట్టేందుకు ప్రతి సోమవారాన్ని పోలవరం డే గా ప్రకటించినట్లు చెప్పారు. పోలవరం నిర్మాణ పనులు వేగవంతంగా జరిగేందుకు, సకాలంలో పూర్తి చేసే విధంగా ప్రతి సోమవారం సమీక్ష చేస్తారని వివరించారు. ఈ లక్షలాది మంది రైతులకి జీవనాధరమైన పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తగిన నిధులు విడుదల చేయాలని ఎంపి కేశినేని శివనాథ్ కోరారు. అలాగే పోలవరం ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కి , భవిష్యత్తుకు ప్రాణాధారమన్నారు.

**జగన్ నిధుల దుర్వినియోగం పై ప్రశ్నాస్త్రం** గత ప్రభుత్వ హయంలో కేంద్ర పథకాల ద్వారా ఆంధ్ర రాష్ట్రానికి అందిన 62,400 కోట్ల రూపాయలు నిధుల దుర్వినియోగం జరిగింది? కేంద్ర నిధులకు రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ నిధులు ఇచ్చిందా అంటూ ప్రశ్నోత్తరాల సమయంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ను ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) టీడీపీ ఎంపీ దగ్గమళ్ల ప్రసాద రావు తో కలిసి ప్రశ్నించారు.. అలాగే ఆ నిధుల ఖర్చుపై రాష్ట్రప్రభుత్వం యుటిలైజేషన్ సర్టిఫికెట్లు (యూసీ) ఇచ్చిందా? అంటూ అనుబంధ ప్రశ్న కూడా అడగటం జరిగింది. ఏపీకి ఇచ్చిన కేంద్ర నిధులపై కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖిత పూర్వకంగా వివరాలు ఇవ్వటం జరిగింది.

# కోపరేటివ్ సొసైటీ బిల్డింగ్ ఆక్రమణను అడ్డుకోండి

- ప్రజా సమస్యల ప్రజావేదికలో పిర్యాదు
- సత్వరమే పరిష్కరించాలంటూ బిజెపి నాయకుల డిమాండ్



**చేజర్ల జులై 22 (వార్తాప్రభ)** మండలంలోని మాముడూరు గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కిషన్ మోర్చా కార్యవర్గ సభ్యులు కుంకు బాలయ్య నాయుడు జిల్లా ఉపాధ్యక్షులు అల్లంపాటి నారాయణరెడ్డి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో గ్రామ కోవరేటివ్ సొసైటీ బిల్డింగ్ పై అర్జీ ఇవ్వడం జరిగింది. అనంతరం వారు పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఆ గ్రామానికి చెందిన కో-ఆపరేటివ్ సొసైటీకి సంబంధించిన బిల్డింగ్ గత 50 సంవత్సరాల క్రితం నిర్మించ బడినది. సదరు స్థలమును గ్రామస్తులు కొంతమంది స్థల రిజిస్ట్రేషన్ కూడా కో-ఆపరేటివ్ సొసైటీ వారికి రిజిస్టర్ చేసి ఉన్నారు. ఆ స్థలంలో బిల్డింగు రైతులు ధాన్యము నిలువ ఉంచుకొనుటకు ఎంతో ఉపయోగకరంగా ఉండేది. అయితే గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు బాలిరెడ్డి సుధాకర్ రెడ్డి అనే అతను తన పలుకుబడిని ఉపయోగించి సుమారు పది లక్షలకు వరకు సొసైటీలో డ్రా చేసి సదరు బిల్డింగును పగలగొట్టినాడు. ప్రభుత్వం నుండి అనుమతులు లేనందున సదరు బిల్డింగును పగలగొట్టవలసిన వాస్తవంగా అవసరం లేదు. అందులో ఉన్న విలువైన దరతులు టేకు ద్వార బంధములు అమ్ముకుని సదరు బిల్డింగును పగలగొట్టినప్పుడు ఎలాంటి ఎస్టిమేషన్లు లేకుండా అధికార దుర్వినియోగానికి పాల్పడి అప్పటి సీఈవో అధికారి సహకారంతో దుర్వినియోగం జరిగినది. ఆ స్థలము పారిజాత చారిటబుల్ ట్రస్ట్ కి బాలిరెడ్డి సుధాకర్ రెడ్డి అక్రమ పద్ధతిలో కట్టబెట్టి ఆ స్థలమును కబ్జా చేసి నాదేనని షాపింగ్ కాంప్లెక్స్ కట్టాలని ప్రయత్నం చేయుచు న్నాడంటూ అందువలన తమరు గ్రామస్తులుగా మేము ఇచ్చిన ఫిర్యాదు మేరకు పూర్వపరాలు విచారణ చేసి తక్షణమే అన్యాక్రాంతమైన స్థలమును వైసీపీ నాయకుడు బాలిరెడ్డి సుధాకర్ రెడ్డి దగ్గర నుండి రికవరీ చేసి ఆ స్థలమునకు హద్దులు ఏర్పాటు చేసి మా గ్రామానికి న్యాయం చేయాలని గ్రామస్తులుగా మేము ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డిప్యూటీ తహశీల్దారుకి ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు.

# డ్రగ్స్ వద్దు ప్రాణం ముద్దు- కె.వి రామకృష్ణయ్య!!!



**మచిలీపట్నం జులై 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మాదకద్రవ్యవసనం ప్రాణాంతకం కాకూడదని సీనియర్ సివిల్ జడ్జి కె.వి.రామకృష్ణయ్య పిలుపునిచ్చారు. మచిలీపట్నం సోమవారం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కోనేరు సెంటర్ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు డ్రగ్స్ వద్దు ప్రాణంముద్దు అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించి మున్సిపల్ కార్యాలయం వద్ద మానవ హరం ఏర్పాటు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాలు వాడకం వల్ల చిన్న వయసులోనే జీవితాన్ని కోల్పోవడం జరుగుతుందని, ఇందుకు వారి కుటుంబ నేపథ్యం, క్యూరియాసిటీ, ఒంటరితనం, మానసిక ఒత్తిడి, మత్తు పదార్థాలు సేవించడం వల్ల కలిగే దుష్ప్రభావాలు, కుటుంబ కలహాలు, పేదరికం ముఖ్య కారణంగా కనిపిస్తుందని, ఈ సమస్యల నివారణకుతల్లిదండ్రులు ఎక్కువ సమయం పిల్లలతో గడపడం,ఆరోగ్యకరమైనఅలవాట్లు నేర్పటం, పిల్లలకు డబ్బులు తక్కువగాఇవ్వటం,ఆరోగ్యకరమైన వినోద కార్యక్రమాలలో పాల్గొనటం వంటి చేయాలని సూచించారు. కృష్ణాజిల్లా ఐసిడిఎస్ పిడి సువర్ణ మాట్లాడుతూ డ్రగ్స్ కు అలవాటు పడిన వారికి ఆకలి తగ్గిపోవడం, నిద్ర పట్టకపోవడం, జ్ఞాపకశక్తి మందగించటం, మానసిక ఒత్తిడి, అందరితోగొడవపడటం, చేతులు కాళ్లువణకటం, మాటతడబడటం, కళ్ళుఎర్రబడటం, కోపంగా, దురుసుగా ప్రవర్తించడం, చర్మం పాలిపోవడం, శ్వాస సమస్యలు, ఒంటరిగాజీవించడానికి ప్రయత్నించటం, తరచూ డబ్బు కోసం పెద్దవారిని విసిగించడం వంటి లక్షణాలు కనిపిస్తాయని, దీని నివారణ కొరకు మీకు దగ్గరలో ఉన్న డి అడిక్షన్ సెంటర్లను (ప్రభుత్వ ఆసుపత్రులు) సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బాపిరాజు, డిసిపిఓ మౌనిష, ఓ ఎస్ సి సెంట్రల్ అడ్మినిస్ట్రేటర్ ఆర్చిష్మ, సిడిపిఓ గ్లోరీ, బి కిషోర్, అంగన్వాడి సూపర్వైజర్స్, మరియుటీచర్లు,ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అందరూ సామాజిక స్పృహను పెంపొందించుకోవాలి



**విజయవాడ పశ్చిమ జులై 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విద్యార్థులు అందరూ సామాజిక స్పృహను పెంపొందించుకోవాలని రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ రావూరి సుబ్బారావు (దత్త) అన్నారు. రోటరాక్ట్ క్లబ్ ఆఫ్ పీఎస్సీఎంఆర్ కాలేజ్ ఇన్స్టలేషన్ కార్యక్రమం ఆ కళాశాల ఆవరణలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హజరైన రావూరి సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థుల్లో సేవా భావాన్ని పెంపొందించే లక్ష్యంతో రోటరీ క్లబ్ విద్యాసంస్థల్లో రోటరాక్ట్ క్లబ్ను నిర్వహిస్తుందన్నారు. విద్యార్థి స్థాయిలో సామాజిక సేవల్లో భాగస్వాములయ్యే విద్యార్థులు రానున్న రోజుల్లో సమాజానికి మరింత మేలు చేసే దిశగా అడుగులు వేస్తారని చెప్పారు. కళాశాల కార్యదర్శి చిట్టా అమర్ సుధీ, కోశాధికారి కాజా రాఘవయ్య మాట్లాడుతూ రోటరాక్ట్ క్లబ్ విశిష్టతను, వివిధ సేవ కార్యక్రమాలను గూర్చి వివరించారు. హిందూహైస్కూల్స్ కమిటీ ఎల్లప్పుడూ సమాజ సేవా కార్యక్రమాలను నిర్వహించడంలోనూ, ప్రోత్సహించడంలో ముందుంటుందని చెప్పారు. నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన రోటరాక్ట్ క్లబ్ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. రోటరాక్ట్ క్లబ్ అధ్యక్షునిగా అర్షిత్ భరద్వాజ్, కార్యదర్శిగా అచ్యుత, ఉపాధ్యక్షులుగా శశాంక్ తదితరులు బాధ్యతలు స్వీకరించారు. రోటరీ సభ్యుడు ఎంవీ ప్రసాద్ ఇన్స్టలేషన్ కార్యక్రమాన్ని నిర్వహంచారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. పతంజలి శాస్త్రి, ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎస్ మణికంత, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ డాక్టర్ పీ నరేష్, రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ మిడ్టౌన్ అధ్యక్షుడు గుడిపాటి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కమిషనర్ ను కలిసిన ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**జగ్గయ్యపేట జులై 22 (వార్త ప్రభ)**విజయవాడ పోలీసు కమిషనరేట్ కొత్త సిపి గా బాధ్యతలు స్వీకరించిన ఎస్.వి. రాజశేఖర బాబు ను జగ్గయ్యపేట శాసనసభ్యులు రాజగోపాల్ తాతయ్య మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# రాజ్య సభ ఎం.పి పి.టి. ఉషను కలిసిన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)



**ఢిల్లీ** మాజీ క్రీడాకారిణి, రాజ్య సభ ఎంపి పిటి ఉష ను విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) సోమవారం ఆమె నివాసంలో కలవటం జరిగింది. ఆంధ్రప్రదేశ్ అథ్లెట్స్ కి బ్రాండ్ అంబాసిడర్ గా వుండాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షను తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ లో క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించటానికి సీఎం చంద్రబాబు నాయుడు ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారో సవివరంగా వివరించారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆలోచనను అర్థం చేసుకున్న రాజ్య సభ ఎంపి పిటి ఉష సానుకూలంగా స్పందించారు. త్వరలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విచ్చేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలుస్తానని ఎంపి కేశినేని శివనాథ్ కు తెలియజేశారు. ఎంపి కేశినేని శివనాథ్ పుష్పగుచ్చం అందించి క్రీడాకారిణిగా పిటి ఉష సాధించిన విజయాలను గుర్తు చేశారు. ఒలింపిక్ క్రీడల అథ్లెటిక్స్ లో ఫైనల్స్ చేరిన తొలి మహిళా క్రీడాకారిణిగా పిటి ఉష రికార్డు సృష్టించింది. 1983 నుంచి 1989 మధ్యకాలంలో ఉష ఆసియన్ ట్రాక్ అండ్ ఫీల్డ్స్ పోటీలలో 13 స్వర్ణ పతకాలను సాధించింది.

# విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ కిట్ పంపిణీ



**చేజర్ల జులై 22 (వార్తాప్రభ)** చేజర్ల గ్రామ పంచాయతీ ఎస్సి కాలనీలో ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం అందచేస్తున్న స్కూల్ కిట్లు బ్యాగులు బెల్ట్ లు ప్రధానోపా ధ్యాయుడు రమణా రెడ్డి సోమవారం విధ్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆ గ్రామ పంచాయతీ 9వ వార్డు సభ్యురాలు సోమవరపు సంగీత పాల్గొని విద్యార్థులకు ఆమె చేతుల మీదగా ఈ కిట్ లను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ మండల నాయకులు సోమవరపు హజరత్ మరియు కాకుమురి జయరామయ్య ఆత్మకూరు సుబ్బరాయుడు వెంకట కృష్ణయ్య రవికుమార్ తిరుపతయ్య విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కాలినడకన కోనకు రావి లక్ష్మీ నర్సారెడ్డి

### మొక్కులు తీర్చుకొనుటకు పాదయాత్రగా బయలుదేరిన చేజర్ల టిడిపి నాయకులు



**చేజర్ల జులై 22 (వార్తాప్రభ)** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినందుకు మరియు ఆత్మకూరు నియోజకవర్గం కూటమి అభ్యర్థిగా ఆనం రామనారాయణ రెడ్డి గెలిచి మంత్రిగా నియమితులైన సంధర్భంగా పెంచలకోన దేవస్థానం లక్ష్మీ నరసింహ స్వామి వద్దకు కాలినడకన వస్తానని చేజర్ల మండల టిడిపి అధ్యక్షులు రావి లక్ష్మీ నరసారెడ్డి మొక్కుకున్నారని ఈ సంధర్భంగా సోమవారం ఉదయం 4.30 నుండి చేజర్లలోని రామాలయంలో పూజలు చేసి మొక్కు తీర్చుకోవడానికి కాలినడకన పెంచలకోనకు బయలుదేరారు. వారి వెంట కుటుంబ సభ్యులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు 30 మంది బయలుదేరారు. మార్గమధ్యలో ఆదురుపల్లిలో టిడిపి నాయకులు చీర్ల వెంకటేశ్వర్లు పీర్ల వెంకటయ్య వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా చేజర్ల మండల టిడిపి అధ్యక్షులు రావి లక్ష్మీ నరసారెడ్డి మాట్లాడుతూ తన మొక్కు తీర్చుకోవడానికి కాలినడకన పెంచలకోనకు బయలుదేరామని తెలిపారు. ఆదురుపల్లి సెంటర్ నుంచి గోవింద నామస్మరణలతో పెంచలకోనకు బయలుదేరారు.



# జన సైనికురాలి కుటుంబానికి 5 లక్షల చెక్ అందించిన నాగబాబు




**మంగళగిరి,జూలై 22 (వార్తాప్రభ) :** మన్యం జిల్లాలోని పాలకొండ నియోజక వర్గంకు చెందిన దుప్పాడ కుమారి కుటుంబానికి 5 లక్షల బీమా చెక్కును అందజేసిన జనసేన PAC చైర్మన్ కొణిదల నాగబాబు. పాలకొండ నియోజకవర్గంలోని పాలకొండ మునిసిపాలిటీలో పెద్దకాపు వీధికి చెందిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యురాలు దుప్పాడ కుమారి ప్రమాదవ శాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. ఆ కుటుంబ సభ్యులకు 5 లక్షల చెక్కును జనసేన పార్టీ కార్యాలయం మంగళగిరిలో పంపిణీ చేసిన జనసేన పార్టీ రాష్ట్ర PAC చైర్మన్ కొణిదెల నాగబాబు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యక్షులు గర్భాన సత్తిబాబు, జనసేన స్థానిక నాయకులు గుల్లెపెండలు లక్ష్మణ్,జనసేన శ్రీకాకుళం జిల్లా సంయుక్త కార్యదర్శి జనసేన జానీ మరియు మాదాసి సంతోష్ పాల్గొన్నారు .

# కాలుష్య కోరల్లో చిక్కుకుంటున్న పంటపొలాలు

## రైతులను కాపాడండి : ఆరుగొలను రైతుల ఆవేదన



**హనుమాన్ జంక్షన్,జూలై 22 (వార్తాప్రభ) :** పచ్చని పంటపొలాల్లో పరిశ్రమకు అనుమతులు ఎలా ఇచ్చారో నిగ్గుతేల్చాలని రైతులు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. బాపులపాడు మండలం ఆరుగొలను గ్రామంలో ఇథనాల్ పరిశ్రమ పెట్టేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. రైతుల అభిప్రాయాలు తెలుసుకోకుండా రైతుల సమ్మతి లేకుండా ఫ్యాక్టరీ ఎలా నిర్మిస్తారని ఆ గ్రామానికి చెందిన రైతు నాయకుడు ముల్పూరు వెంకటరత్నం సోమవారం బాపులపాడు తాసిల్దార్ అంకెం శ్రీనివాస్ ను ప్రశ్నించారు. కడుతున్న ఫ్యాక్టరీ ని నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. గ్రామానికి చెందిన పలువురు రైతులు వినతి పత్రం పై సంతకాలు చేశారు. సాగుభూముల్లో పరిశ్రమ పెట్టేందుకు అనుమతులు ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. గత ప్రభుత్వం ఇచ్చిన అనుమతులతో మాకు సంబంధం లేదని అధికా రులు తప్పించుకుంటున్నారని ముల్పూరు వెంకటరత్నం అంటున్నారు. కనీస సదుపాయాలు లేకుండా ఫ్యాక్టరీ ఎలా నిర్మిస్తారని అన్నారు. రైతులంతా తామంతా వ్యతిరేకిస్తున్నప్పటికీ ఫ్యాక్టరీ ని నిర్మాణం చేయటం ఎంత వరకు సమంజసం అని అన్నారు. పంట కాలువలను సైతం పూడ్చివేయటం బోదెలను ఆక్రమించి రహదారి నిర్మాణం చేయటం అమానుషమని అన్నారు. ఫ్యాక్టరీ నిర్మాణం చేస్తే మా భూములు బీడు భూములుగ మారే పరిస్తితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇథనాల్ పరిశ్రమ పెట్టేందుకు అనుమతులు మంజూరు చేసిన ఎస్టాబ్లిష్మెంట్ రద్దు చేయాలని కోరుతూ ఉన్నతాధికారులకు వినతి పత్రాలు ఇచ్చినట్లు ముల్పూరు వెంకటరత్నం తెలిపారు. ఉన్నతాధికారులకు ఈ విషయం పై సమాచారం ఇస్తానని ఎం ఆర్ ఓ తెలిపారు.

# ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి..!




**కోడూరు, జూలై 22 (వార్తాప్రభ) :** కోడూరు మండలంలోని సచివాల యాల్లో ఈ నెల 23 నుంచి 27వ తేదీ వరకు నిర్వహించే ప్రత్యేక ఆధార్ కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ ఆర్.శ్రీనివా సరావు ఒక ప్రకటనలో కోరారు. కోడూరు, ఉల్లిపాలెం సచివాలయ పరిధిలోని ప్రజలకు కోడూరు-2 సచివాలయం వద్ద, మందపాకల, పోటుమీద ప్రజలకు మందపాకల సచివాలయంలో, లింగారెడ్డిపాలెం ప్రజలకు అదే గ్రామ పంచాయతీ వద్ద, విశ్వనాథపల్లి, వి. కొత్తపాలెం, పిట్టల్లంక, సాలెంపాలెం సచివాలయాల ప్రజలకు విశ్వనాథపల్లి సచివాలయంలో ఈ కేంద్రాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రతి కేంద్రం వద్ద ఒక మహిళా పోలీస్, వెల్ఫేర్ అసిస్టెంట్ విధులు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ తెలిపారు.

# జాయింట్ కలెక్టర్‌గా సంపత్ కుమార్ సేవలు అద్వితీయం



**విజయవాడ, జూలై 22 (వార్తాప్రభ) :** -ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్‌గా డా. పి.సంపత్ కుమార్ అందించిన సేవలు అద్వితీయమని.. ఆయన అత్యంత సమర్ధవంతమైన అధికారిగా గుర్తింపు తెచ్చుకున్నారని జిల్లా కలెక్టర్ డా. జి. సృజన పేర్కొన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్‌గా పనిచేసిన సంపత్ కుమార్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా బదిలీపై వెళ్తున్న నేపథ్యంలో సోమవారం పింగళి వెంకయ్య సమావేశం మందిరంలో జరిగిన వీడ్కోలు కార్యక్రమంలో ఆయన్ను జిల్లా అధికారులు ఘనంగా సత్కరించారు. వివిధ శాఖల అధికారులు ఆయనతో అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కలెక్టర్ సృజన మాట్లాడుతూనిబద్ధతతో, క్రమశిక్షణతో సంపత్ కుమార్ సేవలు అందించి.. తనదైన ముద్ర వేసుకున్నారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమల్లో ప్రతి అంశంలోనూ కిందిస్థాయి సిబ్బందికి సరైన మార్గనిర్దేశనం చేస్తూ, మంచి ఫలితాలు వచ్చేలా పనితీరు కనబరిచారన్నారు. ముఖంపై చిరునవ్వును చెదరనివ్వకుండా, విధి నిర్వహణ పరంగా రాజీపడకుండా సేవలందించారన్నారు. భవిష్యత్తులోనూ ఆయన మరిన్ని ఉన్నతస్థానాలకు చేరుకోవాలని కోరుకుంటున్నామని పేర్కొన్నారు. అనంతరం డిఆర్ఓ వి. శ్రీనివాసరావు, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, డిపిఓ ఎన్ వి శివప్రసాద్ యాదవ్ హౌసింగ్ పీడీ రజిని కుమారి ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ డి.వి. రమణ, ఆర్ అండ్ బి ఎస్ఈ వి కే విజయ శ్రీ , డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై ఆఫీసర్ జి మోహన్ బాబు డిస్ట్రిక్ట్ యా నిమల్ హస్బెండరీ ఆఫీసర్ కె. విద్యాసాగర్, ఫిషరీస్ డిడి పెద్దిరాజు, డిస్ట్రిక్ట్ హార్టికల్చర్ ఆఫీసర్ పి. బాలాజీ కుమార్, డ్రామా ప్రాజెక్ట్ డైరెక్టర్ జే.సునీత అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సమగ్ర శిక్ష జీ మహేశ్వర రావు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి ఉమాదేవి ఏపీఎంఐపీ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.ఎం సుభాని, గ్రౌండ్ వాటర్ డిప్యూటీ డైరెక్టర్ బి నాగరాజు లు జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్ ను ఘనంగా సన్మానించారు




ఎన్టీఆర్ జిల్లా మైలవరం జి.కొండూరు మండలాల్లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీ కోసం) కార్యక్రమంలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు -మైలవరం,జూలై 22 (వార్తాప్రభ) :

# గణపవరంలో ఫీల్డ్ అసిస్టెంట్ ఆత్మహత్యాయత్నం

- అధిక మోతాదులో టాబ్లెట్స్ మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ తన్నీరు గంగరాజు
- మైలవరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎఫ్ఎ గంగరాజు
- తన చావు కు కారణం నంబూరి శ్యామ్ కారణం అంటూ సూసైడ్ నోట్





**విజయవాడ,జూలై 22 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా, మైలవరం మండలంలోని గణపవరం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న తన్నీరు గంగరాజు సోమవారం అధిక మోతాదు లో టాబ్లెట్స్ తీసుకుని ఆత్మహత్యాయ త్నానికి పాల్పడ్డాడు.తన చావు కు కారణం గ్రామానికి చెందిన నంబూరి శ్యాం ప్రసాద్ కారణమని గంగరాజు సూసైడ్ నోట్ లో రాశాడని గంగరాజు తండ్రి తన్నీరు వెంకటేశ్వరరావు తెలిపాడు.గంగరాజు సూసైడ్ నోట్లో టి.గంగరాజు అను నను 35,000 రూపాయలు ఇవ్వాలి లేదా నీమీద ఎని నిందలు అయిన వేస్తా నీ ఉద్యోగం తీస్తా అని నన్ను బెదిరిస్తున్నాడు. అయ్యా! నా చావు కి కారణం నంబూరి శ్యామ్ ప్రసాద్ నేను చావడానికి కారణం నంబూరి శ్యామ్ ప్రసాద్ అని ఉంది. ప్రస్తుతం గంగరాజు మైలవరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్నాడు.మరోవైపు నా కుమారుడు ఇలా అవడానికి శ్యామ్ కారణమని గంగరాజు తండ్రి వెంకటేశ్వరరావు ఆరోపిస్తున్నాడు.

**నాకు ఏ పాపం తెలియదు :శ్యామ్ ..**గంగరాజు ఆత్మహత్యయత్నానికి నాకు ఎలాంటి సంబంధం లేదని నంబూరు శ్యామ్ ప్రసాద్ తెలిపాడు. గ్రామస్తులే అతనిపై అధికారులకు ఫిర్యాదు చేశారని అన్నాడు.

**ఇంక్వరీ రిపోర్ట్ ను పై అధికారులకు పంపించాం :ఏపివో..** గంగరాజు పై గ్రామస్తులు చేసిన ఫిర్యాదు పై ఏపివో వెంకటేశ్వరరావు ను వివరణ కోరగా ఎఫ్ఎ గా పనిచేస్తున్న గంగరాజు పై గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో ఎంక్వయిరీ చేశాం.పూర్తి నివేదికను పై అధికారులకు పంపించడం జరిగింది.

# ప్రపంచవ్యాప్తంగా 14 రాష్ట్రాలలో స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా సేవలు





**ఏలూరు జిల్లా నూజివీడు,జూలై 22 (వార్తాప్రభ) :** నూజివీడు మండలం బోర్వంచ గ్రామ పరిధిలోని అయిన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలను సీడ్ (seed) ఎగ్జిక్యూటివ్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ సయ్యద్ మజార్ హుస్సేని, వ్యవస్థాపకులు హబీజ్ రిహమాన్ క్వాద్రి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా సయ్యద్ మజార్ హుస్సేని మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా పేద విద్యార్థులకు, నిరుపేదలకు, సాంకేతిక విద్యను అందించడానికి, ఉచితంగా ఆరోగ్య సేవలు, వితంతువులకు, అత్యవసర సహాయక కార్యక్రమాలు చేయడానికి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఏటా సుమారు 5 కోట్ల రూపాయలు ఎడ్యుకేషన్ నిమిత్తం ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా 14 రాష్ట్రాలలో స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలు ఏర్పాటు చేసి అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎల్కేజీ నుండి పీజీ వరకు, సాంకేతిక విద్యలో సైతం రాణిస్తున్న పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించడంతోపాటు స్కాలర్ షిప్స్ కూడా ఇస్తున్నట్లు తెలిపారు. కులాలు, మతాలు, ప్రాంతాలు తేడా లేకుండా నిరుపేదలైన వారు ఎలాంటి సహాయ, సహకారాలు కావాలన్నా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం అనిస్ క్వాద్రి గారు మరియు సదాఫ్ క్వాద్రి గారు , పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం - గాజుల్లంక కాజల్ వే పై రాకపోకలు నిషేధం..

- పోలీస్ పికెట్ ఏర్పాటు
- చల్లపల్లి సీఐ సీహెచ్.నాగ ప్రసాద్.



**ఘంటసాల/అవనిగడ్డ,జూలై 22 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా శ్రీకాకుళం నుండి గుంటూరు జిల్లా గాజుల్లంక మధ్యన కృష్ణాన దిలో ఏర్పాటు చేసిన అనధికార కాజ్ వే పై రాకపోకలు నిలిపివేసినట్లు చల్లపల్లి సిఐ సిహెచ్ నాగ ప్రసాద్ పేర్కొన్నారు. ప్రకాశం బ్యారేజీ నుండి వరద నీటిని దిగువకు విడుదల చేయటంతో శ్రీకాకుళం - గాజుల్లంక గ్రామాలకు వెళ్లే అనధికార కాజ్ వే పలుచోట్ల కొట్టుకుపోవడంతో రాకపోకలు నిలిపి వేసినట్లు చల్లపల్లి సీఐ సీహెచ్.నాగ ప్రసాద్ స్పష్టం చేశారు. శ్రీకాకుళంవద్ద వరద నీటికి తెగిపోయిన కాజ్ వే నుచల్లపల్లి సీఐ నాగ ప్రసాద్, ఘంటసాల ఎస్ఐ కె.ప్రతాప్ రెడ్డితో కలసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ నాగ ప్రసాద్ మాట్లాడుతూ వరదలు రాకముందు కృష్ణా - గుంటూరు జిల్లాలకు చెందిన ప్రజలు శ్రీకాకుళం గాజుల్లంక మధ్య కృష్ణానదిలోని కాజ్ వే పై వివిధ రకాల వాహనాలతో ప్రయాణాలు కొనసాగించే వారున్నారు. ప్రస్తుతం వరదల వల్ల శ్రీకాకుళం గాజుల్లంక గ్రామాల మధ్య కృష్ణానదిలోని కాజ్ వే తెగిపోవడంతో రాకపోకలు నిలిపివేసినట్లు చెప్పారు. శ్రీకాకుళం కృష్ణానదిలో నుంచి రాకపోకలకుఅనుమతి నిలిపివేయడంతో పాటు పోలీసు బందో బస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వరద ముంపు నేపథ్యంలో ప్రజలెవ్వరూ నదీ పరివాహక ప్రాంతాల్లో సంచరించవద్దని సీఐ సూచించారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించండి

- సమాచార శాఖ మంత్రి సారథిని కోరిన జర్నలిస్టులు



**మచిలీపట్నం,జూలై 22 (వార్తాప్రభ) :**రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి మచిలీపట్నం వచ్చిన కొలుసు పార్థసారథిని మచిలీపట్నం ప్రెస్ క్లబ్ తరపున ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆర్&బీ అతిథి గృహంలో మంత్రిని కలిసిన జర్నలిస్టులు తమ సమస్యలను వివరించారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని, నివేశన స్థలాలు ఇవ్వాలని, హెల్త్ ఇన్సూరెన్స్ చేయించాలని మంత్రిని కోరారు. అలాగే ప్రైవేట్ విద్యా సంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు గత టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన మాదిరి 100% ఫీజు రాయితీ ఇవ్వాలని కోరారు. జర్నలిస్టుల సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉందని మంత్రి తెలిపారు. జర్నలిస్టుల న్యాయపరమైన కోర్కెలను నెరవేర్చేందుకు కృషిచేస్తానని మంత్రి కేపీ సారథి అన్నారు.

# ఏపీలో పెరిగిపోతున్న ఊబకాయుల సంఖ్య... ఆర్థిక సర్వేలో వెల్లడి

**అమరావతి,జూలై 22 (వార్తాప్రభ) :** పార్లమెంటు సమావేశాల నేపథ్యంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ జాతీయ ఆర్థిక సర్వే వివరాలను సభ ముందుకు తీసుకువచ్చారు. ఇందులో జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్ఎఫ్ హెచ్ఎస్) నివేదిక వివరాలను కూడా పొందుపరిచారు. అందులో ఊబకాయం అంశాన్ని ప్రముఖ ంగా ప్రస్తావించారు. దేశంలో స్థూలకాయం సమస్య అధికమవుతోందని ఈ నివేదిక చెబుతోంది. 54 శాతం అనారోగ్య సమస్యలకు మూల కారణం అధిక బరువుతో బాధపడుతుండడమేనని స్పష్టం చేసింది. అదే సమయంలో, కొన్ని రాష్ట్రాల్లో ఊబకాయం సమస్య ఆందోళనకర స్థాయిలో ఉందని వివరించింది. ఢిల్లీ, తమిళనాడు, ఏపీ రాష్ట్రాల్లో ఒబెసిటీ సమస్యతో బాధపడే వారి సంఖ్య ఎక్కువగా ఉందని సర్వే పేర్కొంది. ఢిల్లీలో 41.3 శాతం మంది మహిళలు, 38 శాతం మంది పురుషులు... తమిళనాడులో 37 శాతం మంది పురుషులు, 40.4 శాతం మంది మహిళలు ఊబకాయంతో బాధపడుతున్నట్టు వెల్లడించి ంది. ఈ జాబితాలో ఏపీ మూడో స్థానంలో ఉంది. ఏపీలో 31.1 శాతం మంది పురుషులు, 36.3 శాతం మంది మహిళలను ఊబకాయం సమస్య వేధిస్తోందని సర్వేలో వివరించారు.

# నిమ్రా హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**జి.కొండూరు,జూలై 22 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు గ్రామ పంచాయితీ కార్యాలయం ఆవరణలో సోమవారం నిమ్రా హాస్పిటల్ ఆధ్వర్యం లో ఆ హాస్పిటల్ ప్రతినిధి కె వి చరణ్ పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో ఎకో, గుండె సంబంధిత వ్యాధులకు వైద్య సిబ్బంది పరీక్షలు నిర్వహించారు. రోగులకు మందులు అందజేశారు. గ్రామ సర్పంచ్ మండల అరుణ,గ్రామ పంచాయితీ కార్యదర్శి ఏటుకూరి బసవ లింగేశ్వరరావు ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించారు.ఈ కార్యక్రమంలో డా. భాష, జక్రయ్య, షభన తదితరులు పాల్గొన్నారు.

# అమలి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం..



**విజయవాడ,జూలై 22 (వార్తాప్రభ) :** సత్యనారాయణపురం అమలి పాఠశాల విద్యార్థులకు. మహిళా పోలీస్ స్టేషన్ పోలీసులు,వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శులు , అవగా హన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలకు అక్రమ రవాణా సైబర్ క్రైమ్ , ఉమెన్ సేఫ్టీ యాక్ట్, పోక్సోచట్టం, ఈవ్ టీజింగ్ , ఎమర్జెన్సీ నెంబర్లు, సోషల్ మీడియాలో ఫోటోలు వీడియోలు అప్లోడ్ చేస్తే కలిగే అనర్థాలు , వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.అపరిచితుల వద్ద నుంచి ఏమి తీసుకోకూడదని తెలిపారు. 204 మారుతి వ్యాయామశాల సచివాలయం, మహిళా సంరక్షణ కార్యదర్శి బి మృణాళిని ,భాను నగర్ 202 మహిళా సంరక్షణ కార్యదర్శి కె.భవాని, ,214-ముత్యాలంపాడు అరుణకుమారి తదితరులు ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

# నిరుపేదలకు వస్త్రాలు పంపిణీ



**అమలాపురం,జూలై 22 (వార్తాప్రభ) :** అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలానికి చెందిన బ్లెస్సీ నిర్మల చారిటబుల్ ట్రస్టు పరలోక అగ్ని అపోస్తలీక్ ఫౌండర్ ,చైర్మన్ పాస్టర్ ఎన్. పాల్ ఆధ్వర్యంలో రాయవరం మండలం వెంటూరు గ్రామంలో నిరుపేదలకు వస్త్రాలు పంపిణి చేసారు. ఈ సందర్భంగా పాల్ మాట్లాడుతూ నిరుపేదలను ఆదుకునేందుకు తమ ట్రస్టు ముందు ఉంటుందని. అలాగే అందరూ ఇతరులకు సహాయపడేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ ఆర్. కమలాకర్,రాజేష్, రేవలేషన్, ఫ్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడ ఎస్సి హాస్టల్ నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల విద్యార్థిని అదృష్టం కారణమైన ఎస్సీ హాస్టల్ వార్డెని వెంటనే సస్పెండ్ చేయాలి: ఎస్ఎఫ్ఐ




**గుడివాడ,జూలై 22 (వార్తాప్రభ) :** మండలంలో లింగవరం రోడ్ లో ఉన్న ఎస్సీ హాస్టల్లో నిన్న అర్ధరాత్రి 12 గంటల సమయంలో విద్యార్థిని అశ్విని ప్రియదర్శిని అనే విద్యార్థిని మిస్సింగ్ అవ్వటం అనే కారణాలకి దారితీస్తుంది ప్రధానమైన కారణం హాస్టల్లో వార్డెన్ లేకపోవడం వారి సిబ్బంది నైట్ వాచ్మెన్ వీరెవరు విద్యార్థినిలను పట్టించుకోకపోవడం వలన విద్యార్థి మిస్ అవ్వడం జరిగింది. దీని మీద అధికారులు వెంటనే స్పందించి దర్యాప్తు చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మిస్సింగ్ అయిన విద్యార్థిని పట్టుకుని వారి తల్లిదండ్రులకు అప్పగించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది. అదేవిధంగా కృష్ణా జిల్లా వ్యాప్తంగా ఉన్న హాస్టల్ అన్నిటిని అధికారులు సందర్శించి వాటి సమస్యలు పరిష్కరించాలని ఎక్కడైతే బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్న హాస్టల్ వార్డెనలను ఉన్నారో వాళ్ళని వెంటనే విధుల నుంచి తొలగించాలని నైట్ కూడా హాస్టల్లో వార్డెన్లను నిద్రించేలా చేయాలని విద్యార్థినినీలకు విద్యార్థులకు రక్షణ కల్పించాలని విద్యార్థులకు మెసేజ్లు విడుదల చేయాలని అదేవిధంగా వారికి బెడ్లు కేటాయించాలని మంచినీరు సౌకర్యాన్ని ఫుడ్ మెనూ మార్చాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్ర మాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కృష్ణా జిల్లా కార్యదర్శి ఎస్ సమరం, కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు సలీం, గుడివాడ మండల కార్యదర్శి సమీర్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# వైభవంగా జరిగిన గురుపౌర్ణమి పర్వదిన వేడుకలు

● భక్తులతో కిటకిటలాడిన బాబా వారి క్షేత్రాలు








**గుడివాడ,జూలై 22 (వార్తాప్రభ) :** పట్టణంలో వ్యాప్తంగా బాబా వారి మందిరాల్లో గురు పౌర్ణమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. పెద ఎరుకపాడులోని శ్రీ షిరిడి సాయి మందిరంలో జరిగిన వేడుకల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా తెల్లవారు జాము నుండి స్వామివారికి విశేష అభిషేకాలు.. ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేద పండితులు చలమచర్ల మురళీకృష్ణ చార్యులు పర్యవేక్షణలో స్వామివారికి ప్రత్యేక హారతులిచ్చి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేడుకల్లో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థాన విశ్రాంత ఉద్యోగి మండలిక కృష్ణ కుమార్ గురుతత్వంపై భక్తులను ఉద్దేశించి అనుగ్రహభాషణ చేశారు. అనంతరం 2వేల మంది భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించామని దేవస్థాన కన్వీనర్ పాలడుగు రాజీ తెలియచేశారు.

**శ్రీ ద్వారకా సాయి సేవా సమితి ఆధ్వర్యంలో :** స్థానిక వేణుగోపాల స్వామి గుడి ప్రాంగణము నందు శ్రీ ద్వారకా సాయి సేవాసమితి ఆధ్వర్యంలో గురు పౌర్ణమి వేడుకలు భక్తుల సమక్షంలో.. బాబా వారి పూజలు అభిషేకాలతో ప్రారంభమై హెూమాన్ని నిర్వహించి పూర్ణాహుతి కార్యక్రమాన్ని దిగ్విజయముగా నిర్వర్తించారు. పూజా కార్యక్రమాలు అనంతరం భక్తులందరి చేత కావించబడిన హారతిని తిలకించి, బాబా వారీ అన్న ప్రసాదమును వెయ్యి మందికి అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీ వేణుగోపాలస్వామి గుడి ఆచార్యులవారిని ఆలయ ఈ.ఓ. వాసు లు సత్కరించడం జరిగినది. ఆ తరువాత ఈ.ఓ. వాసు శ్రీ ద్వారకా సాయి సేవా సమితి అధ్యక్షుడు దండమూడి సీతారామ స్వామి, ఉపాధ్యక్షుడు మరీదు శ్రీనివాసరావు, సెక్రటరీ నారాయణమూర్తి, భాగవతుల శ్రీనివాసరావు ఉమామహేశ్వరీ లను సత్కరించడం జరిగినది. ఆ తర్వాత శ్రీ ద్వారకా సాయిసేవా సమితి గౌరవ సలహాదారుడు ఎల్లమంద ను సత్కరించారు. శ్రీ ద్వారకా సాయి సేవా సమితి డైట్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆంజనేయులు, నవ్వుల బాబు సత్యనారాయణ, కేవీ కామర్స్ అధినేత కొమ్ము వెంకటేశ్వరరావు లను గురు పూజలో భాగముగా సత్కరించడం జరిగినది. గౌరవనీయులైన ఆలయ పూజారి శ్రీ నరసింహచార్యులు ని శ్రీ ద్వారకా సాయి సేవ సమితి బాబా వారి శేష వస్త్రముతో సత్కరించినారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కనకదుర్గ సభ్యురాలు నాగేశ్వరమ్మ, హైమ, సభ్యురాలు పార్వతి ఇతర భక్త బృందం విశేషముగా పాల్గొని బాబావారీ ఆశీస్సులు పొందారు.

**ఎల్సి ఆఫ్ గుడివాడ ప్రగతి ఆధ్వర్యంలో.. :** ఆదివారం గురు పుజోత్సవం సందర్భముగా 11గంటల నుండి మధ్యాహ్నము 2గంటల వరకు ఎల్సి ఆఫ్ గుడివాడ ప్రగతి వారి ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు జరిగింది. ఈ మెడికల్ క్యాంప్ నందు బిపి, షుగర్, ఈసిజి, 2డి యెకో దంత వైద్య పరీక్షలు, స్త్రీ సంబంధిత వ్యాధుల నిర్ధారణకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సభ్యులు మల్లంపల్లి వెంకట్రావు, సనక సుబ్బారావు, యు. రాంబాబు, కేశవరావు, ఎమ్. వీరశేఖర్, పైదేశ్వరరావు, రాజు గారు, ప్రవీణ్కుమార్, జైన్ మర్ జైన్, ఉరిటి రామారావు వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**మను సేవా సంఘం వారీ ఆధ్వర్యంలో.. :** గురు పౌర్ణమి సందర్భంగా.. స్థానిక కాపు కళ్యాణ మండపము నందు ఉచిత నిత్య యోగ శిక్షణ తరగతులు, యోగ పరిచయ కార్యక్రమం.. యోగ మిత్ర, కేడీఎన్వి శ్రీనివాసరావుచే ప్రారంభించబడి తదుపరి.. డాక్టర్ కొడాలి సోమ సుందర్ రావు, కేడిఎన్వి శ్రీనివాస్, భగవద్గీత పారాయణ కర్త కొలుసు రవి, జి రంగారావు, వగ్రే లీలావతి లకు పట్టణ ప్రముఖులచే సన్మాన ఘనంగా జరిగింది. అనంతరం శానిటరీ సిబ్బంది 15 మందికి, ఆడవాళ్లకు చీర జాకెట్, మగవాళ్ళకు లుంగీ టవల్,. పంపిణీ చేశారు. అధ్యక్షులు చందన్ లీలా శ్రీనివాస్, ఉపాధ్యక్షులు అర్జా ప్రసాద్, చంద్రశేఖర్, రామకృష్ణ (వాకర్స్ క్లబ్), కార్యదర్శి రామారావు, కాపు సేవా సమితి అధ్యక్షులు నరహరిశెట్టి, పొన్నూరు రామకృష్ణ, అధ్యక్షులు కుమారి, వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల సభ్యులు, కాపు కళ్యాణ మండపం కమిటీ సభ్యులు, కాపు సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ లో పుష్ప 2తో ఢీకొట్టనున్న గేమ్‌ఛేంజర్!!




మెగాస్టార్ ఫ్యామిలీకి, అల్లు ఫ్యామిలికి మధ్య గ్యాప్ వచ్చిందన్న వార్తలు సినీ ఇండస్ట్రీలోనే కాదు ప్రజలలో కూడా పెద్దఎత్తున చర్చకు కారణమైన విషయం తెలిసిందే. ఏపీ ఎన్నికల సమయంలో అల్లు అర్జున్ చేసిన పనికి నాగబాబు రియాక్ట్ అవుతూ పోస్ట్ పెట్టడం, ఆ పోస్టుపైన ఘాటుగా స్పందించిన అల్లు అర్జున్ రివర్స్ అటాక్ చేయడంతో మెగా ఫ్యామిలీ, అల్లు ఫ్యామిలీ మధ్య విభేదాలు చోటుచేసుకున్నాయని ప్రజలలో పెద్దఎత్తున చర్చ జరిగింది.

**అల్లు అర్జున్ వర్సెస్ రామ్ చరణ్** అయితే తాజాగా మరో మారు అల్లు అర్జున్ వర్సెస్ రామ్ చరణ్ అన్నది ఇండస్ట్రీలో ఆసక్తికర చర్చకు కారణంగా మారింది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, తమిళ స్టార్ డైరెక్టర్ శంకర్ కాంబోలో వస్తున్న సినిమా గేమ్ ఛేంజర్. ఈ సినిమా పైన మెగా ఫ్యాన్స్ లో భారీ అంచనాలు ఉన్నాయి. పొలిటికల్ బ్యాక్ డ్రాప్ తో వస్తున్న ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పైన దిల్ రాజు తెరకెక్కిస్తున్నారు.

**గేమ్ ఛేంజర్ కీలక అప్డేట్ ఇచ్చిన దిల్ రాజు** రీసెంట్ గా షూటింగ్ కంప్లీట్ కావడంతో ప్రస్తుతం ఈ చిత్రానికి పోస్ట్ ప్రొడక్షన్ పనులు బిజీగా జరుగుతున్నాయి. అయితే ఈ సినిమా విడుదల పైన రామ్ చరణ్ అభిమానులతో పాటు, సినీ లవర్స్ అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో నిర్మాత దిల్ రాజు గేమ్ ఛేంజర్ సినిమా గురించి కీలక అప్డేట్ ఇచ్చారు. పుష్ప 2 తో ఢీకొట్టనున్న గేమ్ ఛేంజర్ ధనుష్ నటిస్తున్న తాజా చిత్రం రాయన్ ప్రీ రిలీజ్ ఈవెంట్ లో పాల్గొన్న దిల్ రాజు రామ్ చరణ్ గేమ్ ఛేంజర్ విడుదల తేదీని చెప్పేశారు. ఈ సినిమాను డిసెంబర్లో క్రిస్మస్ కానుకగా తీసుకురాబోతున్నట్టు దిల్ రాజు ప్రకటించారు . అయితే క్రిస్మస్ కు అల్లు అర్జున్ పుష్ప 2 థియేటర్లలో సందడి చేస్తుంది. ఒకే నెలలో ఇద్దరి సినిమాలు రిలీజ్ కానున్న క్రమంలో పుష్ప 2 తో గేమ్ ఛేంజర్ ఢీకొట్టనుంది.

**అల్లు అర్జున్ , రాం చరణ్ మధ్య సినిమాల చిచ్చు** ఇక రామ్ చరణ్ అల్లు అర్జున్ ఇద్దరి సినిమాలు డిసెంబర్ లో కొట్లాటకు సిద్ధమవుతున్న వేళ ఈ సినిమాలలో ఎవరి సినిమా పై చేయిగా నిలుస్తుంది అన్నది ఫ్యాన్స్ లో ఉత్కంఠకు కారణమైంది. ఏది ఏమైనా ఇద్దరు హీరోల మధ్య మరో మారు సినిమాల రిలీజ్ చిచ్చు పెడుతుందని టాక్ వినిపిస్తుంది.

# 'జవాన్' రికార్డును బద్దలు కొట్టిన 'కల్కి'




ప్రభాస్, డైరెక్టర్ నాగ్ అశ్విన్ కాంబినేషన్లో వచ్చిన 'కల్కి' సినిమా బాక్సాఫీస్ ను షేక్ చేస్తోంది. సినిమా రిలీజ్ అయి నెల రోజులు గడుస్తున్నా కలెక్షన్లు తగ్గడం లేదు. ఇటీవలే ఈ చిత్రం రూ. 1,000 కోట్ల వసూళ్ల మార్కును దాటింది. రూ. వెయ్యి కోట్ల క్లబ్ లో చేరిన ఏడవ భారతీయ సినిమాగా, ప్రభాస్ రెండో చిత్రంగా రికార్డులకెక్కింది. ఇప్పుడు వీకెండ్ వస్తుండటంతో వసూళ్లు మరింత పెరిగే అవకాశం ఉంది. మరోవైపు ఆన్ లైన్ టికెట్ బుకింగ్ పోర్టల్ బుక్ మై షోలో ఈ చిత్రం సరికొత్త రికార్డును క్రియేట్ చేసింది. బుక్ మై షోలో అత్యధిక టికెట్లు బుక్ అయిన చిత్రంగా నిలిచింది. దాదాపు 1.25 కోట్ల టికెట్లు బుక్ అయిన చిత్రంగా రికార్డులకెక్కింది. తద్వారా షారుఖ్ ఖాన్ 'జవాన్' సినిమా పేరిట ఉన్న రికార్డును అధిగమించింది. 'జవాన్' సినిమా 1.20 కోట్ల టికెట్ బుకింగ్స్ తో ప్రస్తుతం రెండో స్థానంలో ఉంది. నిన్న ఒక్కరోజే దాదాపు 1.30 లక్షల 'కల్కి' టికెట్లు బుక్ కావడం గమనార్హం.

# పెండింగ్లో ఉన్న మెస్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

● ఏఐఎస్ ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎం.సాయి కుమార్



**గుడివాడ,జూలై 22 (వార్తాప్రభ) :** అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా 20 నుంచి 30వ తేదీ వరకు హాస్టల్ సందర్శన కార్యక్రమం లో భాగంగా గుడివాడ నియోజవర్గ సమితి ఆధ్వర్యంలో సోమవారం బాలికల వసతి గృహాన్ని సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎం. సాయి కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆడపిల్లలపై జరుగుతున్న అత్యాచారాలన్నీ అరికట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. వెంటనే అత్యాచారాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న గత ఆరు నెలల మెస్ బిల్లులు మరియు కాస్మోటిక్ చార్జీలను వెంటనే విడుదల చేయాలని అన్నారు. అదేవిధంగా శిథిల వ్యవస్థలో ఉన్న బిల్డింగులను మరమ్మతులు చేసి మరియు వసతి గృహాలకు పర్మనెంట్ బిల్డింగులు ఏర్పాటు చేయాలనీ అలాగే ఖాళీగా ఉన్న కుక్, కమాటి వార్డెన్ పోస్ట్ భర్తీ చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల ఛలో కలెక్టరేట్ కి పిలిపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కృష్ణా జిల్లా కన్వీనర్ సాధిక్, విద్యార్థి నాయకులు సన్నీ, షేక్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్యవైశ్య యువజన సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం






**గుడివాడ,జూలై 22 (వార్తాప్రభ) :** ఆర్యవైశ్య యువజన సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఆదివారం స్థానిక ఐఎంఏ హాల్ ఎదురుగా ఉన్న గంగా గ్రాండియర్ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్యవైశ్య ప్రముఖులు చిన్నిరామ సత్యనారాయణ, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, గోకవరపు సునీల్, చక్క చెన్నకేశవరావు లు పాల్గొని నూతన కార్యవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన కార్యవర్గం అధ్యక్షుడిగా బెజవాడ బాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా కోపూరి రవికిరణ్, కోశాధికారిగా విస్సంశెట్టి పవన్ ఆదిత్య, ఉపాధ్యక్షులుగా పైడి గోపాలకృష్ణమూర్తి, జవ్వాజి పవన్కుమార్, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులను పలువురు సంఘ పెద్దలు అభినందించారు.

**ఎయిమ్స్ పి. జి. ఎంట్రెన్స్ 130వ ర్యాంక్ సాధించిన అమ్రితకు సత్కారం.. :** ఆదివారం ఉదయం ఘంటసాల గ్రాండ్యూర్ నందు చి. అమ్రిత ఆలిండియా ఎయిమ్స్ పి. జి ఎంట్రెన్స్ నందు 130 ర్యాంకు సాధించిన సందర్భంగా గుడివాడ అ.వో.పా. తరపున ఘనంగా సన్మానం చేయడమైనది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు, ఇతర పెద్దలు, తిలక్ (అవోపా), అధ్యక్షులు కసెట్టి శ్రీనివాస్, ఎండూరి శ్రీనివాస్, విస్సంశెట్టి కిరణ్, కశెట్టి ఉమామహేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# హార్మోనిస్ట్ కొడాలి రాజాను.. శిష్యులు సత్కరించడం గొప్ప విషయము

● కళాకారుల సంఘం గౌరవాధ్యక్షుడు నెరుసు చింతయ్య



**గుడివాడ,జూలై 22 (వార్తాప్రభ) :** గురుపౌర్ణమి పురస్కరించుకుని హార్మోనిస్ట్ కొడాలి రాజాను అయన శిష్యులు నాగమల్లిఖార్జునరావు, నాగుల్, దుర్గారావు లు సత్కరించడం అభినందనీయమని కళాకారుల సంఘం గౌరవ అధ్యక్షుడు నెరుసు చింతయ్య, రిటైర్డు ప్రిన్సిపల్ అంజనేయులు, మాజీ కౌన్సిలర్ గోకరకండ బలరామ్, స్వామిదాసు లు అన్నారు. ఆదివారం స్థానిక నీలామహల్ రోడ్డులోని కళాకారుల సంఘం కార్యాలయంలో గురుపౌర్ణమి పురస్కరించుకుని హార్మోనిస్ట్, కళాకారుల సంఘం అధ్యక్షుడు కొడాలి రాజాను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు అయనను దుశ్శాల్వు, పూలదండలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు మట్టా రాజా, యార్లగడ్డ సత్యనారాయణ, శీలం శ్రీనివాసరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రేపటి నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు

**తెలంగాణ,జూలై 22 (వార్తాప్రభ) :** తెలంగాణ బడ్జెట్ సమావేశాలు మంగళవారం ఉదయం 10 గంటలకు ప్రారంభం కానున్నాయి. మొదట మాజీ ఎమ్మెల్యే లాస్య నందితకు అసెంబ్లీ సంతాపం తెలపనుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఆమె ప్రమాదంలో మృతి చెందారు. లాస్య నందితకు సంతాపం తెలిపే తీర్మానాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టనున్నారు. సంతాపం అనంతరం అసెంబ్లీని వాయిదా వేయనున్నారు. అనంతరం సభా వ్యవహారాల సలహా సంఘం భేటీ కానుంది. బడ్జెట్ సమావేశాల పనిదినాలు, అజెండాను ఖరారు చేయనున్నారు.




ఎన్నికల ప్రచారంలో భాగంగా టీడీపీ పార్టీ ప్రజలకు అండగా ఉంటుందని కమ్యూనిటీ పరంగా కూడ హామీ ఇచ్చింది. ఇప్పుడు బంటుమిల్లి రోడ్డు వద్ద వర్షపు నీటి నిల్వ కారణంగా ఏర్పాడిన సమస్యను 24 గంటల్లో ఎమ్మెల్యే రాము గారు పరిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా గౌడ సంఘం సభ్యులు మరియు మరీదు రోహిణ్ కుమార్ లు ఎమ్మెల్యే రాము కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు..

–గుడివాడ,జూలై 22 (వార్తాప్రభ) :

# కృష్ణా జిల్లాకు వచ్చిన మంత్రి పార్థసారథి కి ఘన స్వాగతం





**మచిలీపట్నం,జూలై 22 (వార్తాప్రభ) :** రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి మచిలీపట్నం రహదారులు భవనాల అతిధి గృహానికి సోమవారం సాయంత్రం చేరుకోగా వారిని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా పోలీస్ అధికారి గంగాధర్ రావు జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖర రావు ఆర్డిఓ ఎం వాణి హౌసింగ్ పీడీ సూర్యనారాయణ, సమాచార పౌర సంబంధాల అధికారి ఎం వెంకటేశ్వర ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి ఏం పద్మావతి పార్వతి డిఎస్ఓ పార్వతి తదితర జిల్లా అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు, పుష్ప గుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో చేపట్టిన, అమలవుతున్న వివిధ అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు, శాంతిభద్రతలు తదితర అంశాలపై వారిని మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మంత్రి పర్యటనలో కృష్ణా జిల్లా గ్రంధాలయ శాఖ మాజీ చైర్మన్ రోండి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు వెనుకబడిన తరగతుల సహకార అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ ఏ మల్లికార్జున ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్

–విజయవాడ, జూలై 22 (వార్తాప్రభ) :




సోమవారం బ్యాంకు ఆఫ్ బరోడా 117వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా మమతా వృద్ధాశ్రమమునందు బ్యాంక్ ఆఫ్ బరోడా దోసపాడు బ్రాంచ్ వాళ్ళు మూడు (3) సీలింగ్ ఫ్యాన్లు వితరణ ఇస్తున్న దృశ్యం.. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ బరోడా దోసపాడు బ్రాంచ్ మేనేజర్ సిహెచ్. సుజన్ కుమార్, రవీంద్ర, స్. కృష్ణ, గిరి, కోటేశ్వరరావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

–గుడివాడ,జూలై 22 (వార్తాప్రభ) :

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188